


రిపబ్లిక్
సంచిక..
బాల
ఫిబ్రవరి/19
వెల..౬ అణా



చి॥ కే. కమల (సీనీ)




చి॥ కందుల వరలక్ష్మి (అనకాపల్లి)




చి॥ పాళెం వెంకటప్పయ్యనాయుడు (విశాఖపట్నం)

దూకుతా! దూకుతా!!



తెనాలి బాల



చి॥ మాగెళ్ల లక్ష్మీనరసింహులు;

# చందూ యొక్క సాహసము.




ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

# అమృతాంజనము

తామర తంపరగా పడు బాధల - తరుమజాలనని భయపడకు
అమృతాంజనము పేరువినినచో - అ[illegible]ల్ల[illegible] డగడ వడకు ॥తా॥

తలనొ[illegible] నొ[illegible]ట్టు - కంటినొప్పి [illegible] నబడదు
పంటినొప్పియు [illegible] యనంబడు - తుంటినొప్పి [illegible] ముడుచుకపోవును॥

ఏదో ఒక రూపముతో వచ్చి - [illegible]ల్ల[illegible] తినున్
బాధల నణచి సేదదీర్చుకొన - స్వీకరింపు మమృతాంజనమున్ ॥తా॥

రొంపదగ్గు ఎగశ్వాసలకు - చెంపపెట్టు అమృతాంజనము
వాతను పట్టిన నరముల పోట్లను - వారించెడి దమృతాంజనము ॥తా॥

తామర గజ్జి [illegible] కురుపులను - తరుమ గలది అమృతాంజనము
అలసిన మేనుకు బలము గూర్చును - అమృతాంజన మర్దనము ॥తా॥

బుద్ధి బలంబు ప్రయోగ మధికమై - [illegible]ద్ధ కూడిన వారలకు
శుద్ధంబైన చురుకు తనము [illegible] - చూపించెడి దమృతాంజనము ॥తా॥

పని పాటులు చల్లగ చేసుకొని - [illegible]గడ శ్రీమంతముగ గడుపుకొన
మదిలోపలను ఉవ్విళ్లూరి - మనుజకోటి [illegible]కై దండ యిది ॥తా॥

పట్టములందును పల్లెలయందున - [illegible]లు నెలకొల్పుకొని
[illegible] ధా[illegible] జనులందరికిని - పరమాద్భుతసాయము చేయున్ ॥తా॥

"ఎప్పుడెప్పుడే బాధకలిగినా - తప్పించెడి దమృతాంజనమే" యని
చిన్న పెద్దలు పాడుచుండెడి - ప్రేమ గీత మమృతాంజనము ॥తా॥

గరిమెళ్ళ సత్యనారాయణ బి. ఎ.

* త్వరలో విడుదల *

శ్యామలా వారి చిత్రరాజము

# ఇన్బవల్లి

(తమిళము)




అపూర్వ
ప్రేమ
హాస్య
అద్భుతరస
మిళిత
మహోత్తర
జానపద చిత్రము

తారాగణం:

మహాలింగం * సరోజ * సరస్వతి * సామినాధన్

క్రిష్ణన్ - మధురం - తదితరులు

---

ఆంధ్ర & ఉత్తర ఇండియాకు డిస్ట్రిబ్యూటర్సు:

ది ఆంధ్రా ఫిలిం సర్క్యూట్

గాంధీనగర్ - విజయవాడ

ఒక దేశాన్నిగురించీ, ఒక జాతినిగురించీ, ఒక ఇంటిని గురించీ మంచి చెడ్డలు ఒకసారి పేరువస్తే, కలకాలం నిలబడి పోతుంది. ఫలాని వారి యింట్లో వంట చాలా బాగుంటుందని పేరువచ్చిందంటే దానికి కారణం, ఆవంట లోని రుచి. వంటరుచికి ప్రధానమైనది మంచి ఇంగువ. మంచి ఇంగువ అంటే,

## 'తిలక్ మార్కు' ఇంగువ.

తిలక్ మార్కు ఇంగువ అన్ని షాపులలోను దొరుకుతుంది.

లేదా, యీ క్రింది అడ్రసుకువ్రాసి తెప్పించుకోవచ్చును.

## గోపాల్జీ హంసరాజ్ అండ్ కో.,

30, గోవిందప్పనాయక్ వీధి, జి. టి. మదరాసు.

---



1950_51 వ సంవత్సరపు భవిష్యత్తునుగూర్చి ఒక సంపన్నుని సందేశము. పండిట్ జీ గారి జ్యోతిషము స్పష్టమయినది. జాతకఫలితములు ఒక సంవత్సరములో జరుగబోవు శుభాశుభములను తెలుసుకొన కోరినచో నేడే ఒక కార్డులో పెడి అక్షరములతో విలాసము, వాయు సమయము, ఒక పుష్పము పేరు వ్రాసిపంపండి. అందుకు జవాబు మీకు లుగు లాభనష్టములు, ఏ వ్యాపారము చేసిన లాభము, సంపద చేకూరుటెట్లు, ఉద్యోగము లభించుట, దాంపత్య అనుకూల ప్రతికూలములు, ప్రయాణములు కోర్టు వ్యవహారములు, పరీక్షలయందు విజయం, వివాహము. స్థిరచరాస్తుల విషయములు జ్యోతిషశాస్త్ర రీత్యా మీకొద్దు చేరినవెంటనే రు 1-4-0 వి. పి. ద్వారా పంపగలము. పోస్టేజివేరు. రానున్న చెడుగులు తప్పించుకొనడానికి దుష్టగ్రహ శాంతులు తెలుపబడును. తప్పని రుజువు చేయువారికి డబ్బు వాపసుచేయబడును. ఒకమారు పరీక్షించినచో తెలియును.

**PT. DEV DUTT SHASTRI RAJ JYOTSHI (B.M.)**
**KARTARPUR (E. P.)**




'BALA'—CHILDREN'S ILLUSTRATED MONTHLY

సంపాదకుడు : న్యాయపతి రాఘవరావు, బి. ఎ.

సహాయ సంపాదకురాలు : న్యాయపతి కామేశ్వరి, బి.ఎ.,ఎల్.టి.

సంపుటి 5] ఫిబ్రవరి, 1950 [సంచిక 7

# * భారత రిపబ్లిక్ *

బాలా

'రిపబ్లిక్' అన్నమాటకి అర్థం తెలుసా? రాజులేని ప్రజల రాజ్యానికి రిపబ్లిక్ అంటారు.

పూర్వం మన దేశంలో హిందూ రాజులు వుండేవారు. వారి ఇష్టంవచ్చినట్టు రాజ్యాలు ఏలేవారు. తరువాత మహమ్మదీయ (తురక) రాజులు వచ్చారు. వాళ్లుకూడా వాళ్ల ఇష్టంవచ్చినట్టూ రాజ్యాలు ఏలేవారు.

తరువాత ఇంగ్లీషువారు వచ్చారు. వాళ్ల రాజే మనరాజు అన్నారు. రూపాయి నోట్లమీదా, తపాలా బిళ్లలమీదా ఆ రాజుల బొమ్మల్నే వేస్తూ వచ్చారు.

ఆఖరికి మనకి స్వరాజ్యం వచ్చింది. అయితే మనకి రాజో?-

"రాజు" అక్కరలేదన్నారు. పెద్దలు ఈ రాజ్యం ప్రజలదే అన్నారు. ప్రజల తరఫున కొందరు నాయకులు ఈ రాజ్యం నడుపుతా రన్నమాట. ఈ నాయకుల్ని మనం ఎన్నుకోవాలి. ఇదీ 'రిపబ్లిక్' అంటే.

బాలా! ఈరాజ్యం నీదీ నాదీ అని తెలుసుకో!

# ఎగురవే జెండా!

బాలా !

ఈ నెల బాల అట్టమీద బొమ్మను చూచావా ?

ఆమె ఎవరు ?

మన భారతమాత.

ఆమె ఏమిటి చేస్తోందీ ?

ఈ రిపబ్లిక్ రోజున జాతీయ పతాకం ఎగరేస్తోంది.


చూట్టూ ఆపిల్లలెవరో తెలుసా ? భారత రిపబ్లిక్‌లోని రాష్ట్రాలు, సంస్థానాలు.

ఆ పిల్లలు ఆ భారతమాతని అడుగుతున్నారు :

"అమ్మా ! మనకి ఈ జాతీయ పతాకం ఎలావచ్చిందమ్మా ?"

తల్లి చెబుతోంది :

"పూర్వం, బ్రిటిషువాళ్లు మనరాజ్యం ఆక్రమించుకొని ఏలుతున్న రోజుల్లో మనం, వాళ్ల జెండానే ఎగరేయవలసి వచ్చింది, ఇదుగో ఈ ప్రక్కన వుండే - ఇదే బ్రిటిషువారి జెండా. దానినే "యూనియన్ జాక్" అంటారు, మన దేశ స్వాతంత్ర్యం పోయి, బ్రిటిషువారి క్రింద మనం వుండవలసి వచ్చింది కాబట్టి వాళ్ల జెండాకు సలాము చేయవలసి వచ్చింది."



పిల్లలు :-అయ్యో ! అలాగా ! సిగ్గు ! సిగ్గు! ఇతరుల జెండాకు మనం సలాం చేయడమా! అమ్మా! మేమే గనుక ఆ రోజుల్లో వుంటే


ఆ జెండాను క్రిందకులాగి మన జెండాను ఎగరేసేవాళ్లం.
ఆ రోజుల్లో మనవాళ్లు చేతగాక వూరుకున్నారేమమ్మా!

భారతమాత:- అయ్యో వెర్రిపిల్లలారా! ఆ రోజుల్లో కూడా అనేక మంది దేశాభిమానులు బ్రిటిషు వారితో దెబ్బలాడేరు. మీరు బాల గంగాధరతిలక్, లాలా లజపత్ రాయి, బిపిన్‌చంద్రపాల్ - ఈ పేర్లు వినేవుంటారు. సుమారు 44 సంవత్సరములకు పూర్వమే వీళ్లు బ్రిటిషువారితో పోరాడి, "వందేమాతరం" జెండాను తయారుచేశారు, ఇదుగో చూడండి. ఈ జెండాయే మన మొట్టమొదటి జాతీయ పతాకం"




పిల్లలు:- భేష్, "వందేమాతరం!" "మనదే రాజ్యం" అని అన్నారా వాళ్లు?


భారతమాత:- అన్నారేగాని ఆ బ్రిటిషు దొరలు వూరుకుంటారా? అందర్నీ జైళ్లలో పెట్టి నానాబాధలూ పెట్టేరు. ఇంతలో మరో పదేళ్లయాక ఏమిటి జరిగిందో తెలుసా? డాక్టరు అనీబిసెంటుగారని ఒక ఐర్లాండు స్త్రీ మనదేశం వచ్చి, మన స్వారాజ్యంకోసం పాటుపడింది. ఆమె "హోమురూలు" ఉద్యమం నడిపి ఈ జెండాను లేవనెత్తింది. మన హిందూదేశం మంచి పవిత్రమైన ఋషిసంతతి దేశంఅని తెలపడానికి ఆమె జెండాలో సప్త మహాఋషుల్ని పెట్టింది. బ్రిటిషు




వారూ, మనం కలిసిమెలిసి స్నేహంగావుండాలని, వాళ్ల జెండానుకూడా ఒక మూలన ఉంచింది.

**పిల్లలు** :-అయితే మన స్వరాజ్యంమాట ఏమయినట్టు? ఆ బిసెంటమ్మ జెండా ఇప్పుడు ఎక్కడా కనిపించలేదే?

**భారతమాత** :-ఆ జెండా ఆమెతోనే అంతరించింది. తరువాత మీ



గాంధీతాతవచ్చి గొప్ప పోరాటం ప్రారంభించాడు. జాతీయపతాకం లోనుండి బ్రిటిషు యూనియన్ జాక్ను తీసి పారేశాడు. దానికి బిములు చరఖాను పెట్టేరు. ఎరుపు, ఆకుపచ్చ, తెలుపురంగులుగల జెండాను తయారుచేశాడు. ఈ జెండావే 1921 నుంచి ఎగురుతూ వచ్చింది. 1931 సం॥లో తిరిగి మనజెండా రంగులలో ఒక చిన్న మార్పు జరిగింది, అది ఏమిటంటే, పైన కాషాయిరంగు, మధ్యన తెలుపు రంగు, దిగువున ఆకుపచ్చరంగు పెట్టేరు. కాషాయిరంగు మనదేశవీరుల త్యాగం తెలియ చేస్తుంది. తెలుపు పవిత్రత తెలియజేస్తుంది. ఆకుపచ్చరంగు అభివృద్ధి తెలియజేస్తుంది. ఈ జెండా మనం సుమారు 15 సంవత్సరాలు ఎగరేశాం. బ్రిటిషు వారితో పోరాడేం. ఆఖరికి మనం 1947 ఆగస్టు 15 తేదీని స్వరాజ్యం తెచ్చుకున్నాం.



**పిల్లలు** :-అయితే అమ్మా! ఇప్పుడు మనం ఎగరేస్తున్న జెండా మీద అదేదో చక్రంవుందే! రాట్నంలేదేమీ?

భారతమాత :- రాట్నానికి బదులు ఆచక్రాన్ని పెట్టేరు. దానినే అశోకచక్రం అంటారు.

పిల్లలు:-ఆ అశోకచక్రంలో వున్న గొప్పేమిటే అమ్మా !

భారతమాత: వెర్రిపిల్లలారా ! అశోకచక్రం ధర్మపాలనకి గురుతు. మనం ధర్మంగా పరిపాలించాలని చెప్తోంది.

పిల్లలు :—అయితే అమ్మా "ధర్మం" అంటూ మా పెద్దన్నయ్యలు ఇంకా చాలా అన్యాయాలు చేస్తున్నారేమీ ?

భారతమాత :_ ఇదే నాకు పట్టుకున్న విచారం, ఈ పెద్దలమని చెప్పుకొనేవాళ్లకు మీరు బుద్ధి చెప్పాలి. ధర్మంగా పాలిస్తే నా గౌరవం నిలబెట్టినవా రవుతారు. ఈ రిపబ్లిక్ రోజున, జాతీయపతాకం ఎగరేస్తూ మీరు దీక్షపూనాలి.

పిల్లలు :-ఏమని ?

భారతమాత :-మేమందరం ఐకమత్యంగా తల్లి గౌరవం, తల్లి మేలు కొరకు పాటు పడతాం " అని.

పిల్లలు :-అలాగే నమ్మా ! నవభారతమ్మా! నీకు నూజోహార్లు !


---




టీచరు :

ఏమిరా సోమూ! ఎ బి సి డీలు రాయమన్నానే! బీ. డీ. లు ఏవీ ?

సోము: బీ డీ లు మా అన్న జేబులో వున్నాయి సార్ ! తెమ్మంటారా ?



# పిచ్చిరాజుగారివీణ

రచన: జి. సుబ్బారెడ్డి (పాలగిరి)

బాలా! మనకి స్వరాజ్యం వచ్చి రెండేళ్లు అయింది. మనరాజ్యం మనవాళ్ల చేతుల్లో పడింది. మన మంత్రులకే అధికారం. ఆ అధికారం ఏవిధంగా వుపయోగిస్తున్నారో! స్వరాజ్యం అనే వీణను ఎలాగ వాయిస్తున్నారో దానినిబట్టి మన ప్రజలు నడుచుకుంటారు. ఈ కథలో ఒక పిచ్చిరాజు చేతిలో వీణ కథ చదవండి.]

అనగనగా ఒకరాజు. ఆ రాజుకి సంగీతం అంటే బహు పిచ్చి. హార్మోనియం, ఫిడేలు, ఫ్లూటు, సారంగి, బుల్ బుల్ తరంగ్, జలతరంగ్ ఇంకా ఇంకా ఎన్నో వాద్యాలు విన్నాడు, నేర్చుకున్నాడు. వీణకూడా నేర్చుకున్నాడు. ఎన్ని నేర్చుకున్నా, ఇంకా ఆరాజుకి తృప్తి లేదు. ఏదేనా ఒక వాయిద్యం మొదలెడితే అదే పట్టుకొని పిచ్చిగా వాయిస్తాడు, విసుగు విరామం లేకుండా!

"మంత్రీ! ఈవీణ వాయించి నాకు విసుగెత్తింది. ఇంకా ఏదేనా కొత్త వాయిద్యం వుంటే తీసుకొనిరా!" అన్నాడు రాజు.

"మహారాజ్! అన్ని వాయిద్యాలూ, ఎక్కడెక్కడ లేనివీ తెచ్చి ఇచ్చాను. ఇక నాతరం కాదు" అన్నాడు మంత్రి.

"వీలులేదు! నాకు ఇంకా కావాలి! కొత్తవి తీసుకురా! లేకపోతే నీకు ఉరిశిక్ష!" అన్నాడురాజు.

మంత్రికి భయం వేసింది. తిన్నగా దేముడు గుడికి వెళ్లి; "ఓ దేవా! నన్ను రక్షించవూ! ఈ పిచ్చిరాజుని నేను తృప్తి పరచ లేకుండా వున్నాను. రక్షించు రక్షించు," అని ప్రార్థించాడు.

దేముడు దయతలచి "అలాగే నేనే ఆ ఏర్పాటు చేస్తాను. నువ్వు నిశ్చింతగా పోయి, హాయిగా పడుకో" అని చెప్పాడు.

ఆ రాత్రి ఏమిటి జరిగిందో తెలుసా? ఆరాజు నిద్రపోతూ వుండగా కలలో రాజుగారికి ఒక విచిత్రవీణ కనబడింది. ఆ వీణ

వాయిస్తే, దాని నాదము విన్నవారు మైమరచి నృత్యంకూడా చేస్తారు! అంత హాయిగా వీణ వాగుతుందన్నమాట.

"ఆహా! అటువంటి వీణ దొరుకుతే ఎంత బాగుండును!" అని రాజు కళ్లు తెరిచేసరికి పరుపుమీద ఒక చిత్రమైన వీణ కనబడింది.

వెంటనే రాజు ఆవీణ ప్రభావం చూద్దామని, తన గదికి కావలివున్న భటుడ్ని పిలిచాడు.

"ఒరే! భటుడా! ఇదుగో వీణ వాయిస్తాను చూడు!" అని వీణ వాయించడం మొదలెట్టాడు.

ఆవీణ వాద్యం వినగానే ఆ భటుడు కల్లుత్రాగిన కోతిలాగ నాట్యం చేయడం మొదలెట్టాడు.


"బలే! బలేవీణ!" అంటూ నవ్వుతూ ఆరాజు ఇంకా వాయించడం మొదలెట్టాడు. సేవకుడు అలాగ గెంతుతునే వున్నాడు.



ఈ తమాషా ఆరాజు తన దర్బారులో చూద్దామని అనుకున్నాడు.

పగలు పదిగంటలయింది. రాజుగారి దర్బారులో మంత్రులు, సామంతులు, విద్వాంసులు, ప్రజలు అందరు కూర్చున్నారు. రాజు తన వీణని పట్టుకొని సభలోనికి వచ్చాడు.

"ప్రజలారా! నేను సుదినము. ఈ వీణ, ఈ విచిత్ర వీణ



దేముడే నాకు ఇచ్చాడు. ఈ వీణ మీ ఆనందము కొరకే సంపాదించాను. ప్రజల ఆనందమే నా ఆనందము. ఇదుగో దీని వాద్యం వినండి, ఆనందించండి; నవ్వండి. గెంతండి" - అంటూ ఆవీణ **తీగలు మీటడం** మొదలెట్టాడు.

ఇంకేముంది! సభలోని వారంతా నిలుచొని తైతై తకతై అంటూ గెంతడం ప్రారంభించారు.

ఇదిచూసి రాజు పకపకమని నవ్వుతూ ఆవీణను ఆపకుండా అలాగే వాయిస్తున్నాడు. సభలోని వారంతా ఒకటే గెంతడం! ఒకటే గెంతడం!! గెంతి గెంతి అలసిపోతున్నారు.!

"రాజా! తమ వాద్యం ఇక చాలు! ఆపండి! ఆపండి! మేము అలసి పోయాము. ఇక గెంత లేము!" అంటూ అందరూ గోల పెట్టేరు.

ఊం హూం! ఆరాజు వింటేగా! పిచ్చివానిలాగ ఆవీణను అలాగే మీటుతున్నాడు. సభికులు అలా గెంతి గెంతి. పాపం, అలిసి పోయి, ఆఖరికి మూర్ఛపోయారు!


రాజుకి అప్పటికిగాని తృప్తి కాలేదు.

"భేష్! ఇదీ నామహిమ! అంటూ ఆరాజు ఆవీణను తన

సింహాసనం పక్కన వుంచి, లేచి సభలో మూర్ఛపడివున్న వాళ్ల దగ్గరకు చూడడానికి వచ్చాడు.

ఇంతలో ఈ వింత అంతా చూస్తున్న ఒక కోతి చప్పున స్తంబందిగి వచ్చింది. ఆ వీణను ఎత్తుకొని తిరిగి స్తంభం మీదికి ఎక్కిపోయింది. ఆవీణ తీగల్ని "టుం" "టుం" మంటూ వాయించడం మొదలెట్టింది.

ఇంకేముంది! ఎదురుగా వున్న రాజు ఆవాద్యం వినగానే గెంతడం మొదలెట్టాడు.



కోతి చేతిలో పడింది వీణ. ది వూరుకుంటుందా? టుం ం మంటూ వాయిస్తూనే ంది. రాజుగారే గెంతడం ముదలెట్టారు. గెంతి గెంతి అలసి యారు.

" బాబోయ్! నాకొద్దు యీ ణ! ఈ వీణ నాకొద్దు బాబో య్! ఓ దేవుడా! రక్షించు! క్షించు!" అంటూ ఆ రాజు డ్వడం మొదలెట్టాడు.

అప్పుడు దేవత ప్రత్యక్ష ంయి :

" ఓ రాజా! చూచితివా! నీకు "వీణ" అనే అధికారం ఇయ్యగానే నువ్వు దానిని దుర్వినియోగంచేసి; ప్రజలను కష్టపెట్టావు. నీవు అధికారానికి తగవు. ఇకముందు బుద్ధి తెచ్చుకో!" అని చెప్పి, మాయమయింది.

కోతి, ఆ వీణను కిందపడేసి పారిపోయింది. వీణ విరిగిపోగానే ప్రజలందరికీ తెలివి వచ్చింది.

తరువాత అందరూ హాయిగా వున్నారు.

---


## అలంకారము: ఆనందము *

ఇంటికి అలంకారం చేసుకోడానికి చాలా మంది ఎన్నో విలువగల వస్తువులను కొంటారు. ఇంటిలో పరిశుభ్రతకు, గాలిని నిర్మాలిన్యం చేయడానికి కర్పూరం చాలా అవ
* * సరమని చాలామందికి తెలియదు. కర్పూరం లేనిఇల్లు అపరిశుభ్రతకు స్థానం. మంచి కర్పూరం కావాలంటే గడియారం మార్కు కర్పూరం కొనండి.

'గడియారం మార్కు' కర్పూరం అన్ని షాపుల లోను దొరుకుతుంది. లేదా, యీ క్రింది అడ్రసుకు వ్రాయండి.

గోపాల్‌జీ చాంపషీ అండ్ కో.,

30, గోవిందప్పనాయక్ వీధి, జి. టి. మదరాసు 1.

# స్వరాజ్య యుద్ధం కథ




* 1857 తిరుగుబాటు *

బాలా!

తొంభై మూడేళ్ల క్రిందట ప్రారంభమయింది ఈ యుద్ధం. అప్పుడు మన దేశీయ సైనికులు తెల్లదొరల సైన్యాలపై తిరుగుబాటు చేశారు.

అంటే-"ఈ తెల్లదొరల రాజ్యం మాకువద్దు" అని తెలియజేశారు.

ఇదే మన స్వాతంత్ర్య యుద్ధంలో మొదటి మెట్టు.




## స్వరాజ్యం మా జన్మ హక్కు

1857 తిరుగుబాటు తరవాత సుమారు 25 ఏళ్లకు జాతీయ కాంగ్రెస్ పుట్టింది.

ఈ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసమే పాటు పడేవారు.

కాని, 1906 లో తిలక్ ఏమన్నాడో తెలుసా?

## ల గంగాధర తిలక్

రాజ్యం మన జన్మహక్కు''
టిషు శత్రువులతో పోరాడి
రాజ్యం తెచ్చుకోవాలి!''

అన్నందుకు తిలక్‌ని జైలులో
రు!

గాక మన స్వరాజ్యం కోసం
న వారిలో 'ఆనీ బిసెంట్'
లు. ఈమెయే—

రూలు'' ఉద్యమం నడిపింది.
నాటలు బ్రిటిష్‌వారు వింటారా?

*







సహాయ నిరాకరణ ఉద్యమం

ఇన్నాళ్లూ నాయకులు ఎంత వాదించినా ప్రయోజనం లేక పోయింది. అప్పుడు మన గాంధీ తాత—1921 లో—

"విదేశీ బట్టలు, విదేశీ బడులు, విదేశీ కోర్టులు విదేశీ ఉద్యోగాలు వదిలిపెట్టండి! బ్రిటిషువారికి ఎందులోనూ సహాయం చేయకండి!" అన్నాడు.

గాంధీ తాత చెప్పినమాటలు దేశంలోని ప్రజలందరూ విన్నారు.

బ్రిటిషు ప్రభుత్వంవారికి కోపంవచ్చింది. అందర్నీ జైళ్లలో పెట్టేశారు!





ఉప్పు సత్యాగ్రహం.

గాంధీ తాత ప్రారంభించిన సహాయనిరాకరణ యుద్ధం ఆగలేదు.

1931 లో గాంధీ తాత : “మన దేశంలో వస్తువులమీద మనకి హక్కువుంది. సముద్రంలోని ఉప్పుమీదకూడా పన్ను వేయడం అన్యాయం. అంచేత ఈప్రభుత్వాన్ని ఎదిరించి ఉప్పు అందరూ చేసుకోండి ”-అని అన్నాడు.

ప్రభుత్వాన్ని ఎదిరించి అందరూ ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. మళ్లీ అందర్నీ జైళ్లలో పెట్టేరు!



గుండ్రపు బల్ల సభ

ఈ "గాంధీ తాత" చాలా గట్టివాడు. దేశంలోని ప్రజలందరూ ఇతని మాటే వింటున్నారు. ఇంక లాభం లేదు.

ఈతనిని మంచి చేసుకొని, ఒక సంధి చేసుకోవాలని లండన్‌లో దొరలు ఒక సభ చేసి, గాంధీ తాతని, ఇంకా మరి కొందరు నాయకుల్ని పిలిపించారు.

సభలో హిందూదేశం గురించి చర్చించారు.

గాంధీ తాత–"మాకు పూర్తిగా స్వరాజ్యం ఇస్తేనేగాని ఊరుకోము" అన్నాడు.



"పోండి! మా దేశం విడిచి పోండి"

కాంగ్రెసు పోరుపడలేక 1935 లో ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేశారు. కాని అది పూర్తి స్వరాజ్యం కాదు.

ఇంతలో 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది. 1942 లో జపానువారు ఇండియామీదికి దండెత్తి వస్తున్నారు. మనల్ని మంచిచేసుకోడానికి బ్రిటిషువారు ప్రయత్నించారు. అప్పుడు గాంధీతాత :

"మీ యుద్ధాలతో మాకు పనిలేదు. మీరు మా దేశం విడిచి పోండి. మేము హాయిగా వుంటాము" అన్నాడు.

తిరిగి జైళ్లు! దేశంలో అల్లకల్లోలం!

## తుపాకి గుండు!

కాంగ్రెసు వాదులు నడిపించే యుద్ధం శాంతి యుద్ధం. "శాంతి గింతీ జాంతేనై! ఈ తెల్ల దొరలను తుపాకులతో కాల్చి, బెదరించి మన దేశంనుంచి తరిమివేయాలి"- అన్నవారిలో భగత్ సింగ్ ఒకడు.

ఈ వీరుడ్ని ఉరితీసేశారు!

*




భగత్‌సింగ్



*

## నేతాజీ బోస్

నేతాజీ బోసుని మరువ గలమా?

బర్మాలో ఆజాద్ హింద్ ఫౌజ్‌ను లేవదీసి ఇండియా స్వాతంత్ర్య యుద్ధాన్ని సాగించాడు.

బ్రిటిష్‌వారిని ఆఖరికి హడల్ కొట్టినది ఈ బోసు వీరుని సైన్యాలే!

# 1947 ఆగస్టు 15

సుమారు 90 యేళ్ల పోరాటం తరువాత బ్రిటిషువారు మనకి పూర్తిగా స్వరాజ్యం ఇచ్చిన దినం ఇది.

జవహర్‌లాల్ ఢిల్లీ కోటమీద మన జాతీయ పతాకం ఎగరేశాడు.

*

1950 జనవరి 26

ఇదే భారత రిపబ్లిక్ దినం.

ఈతడే మన రిపబ్లిక్ ప్రథమ అధ్యక్షుడు.



రాజేంద్ర ప్రసాద్





సరే! — ఈ బొమ్మ చూడండి!

ఎవరా పాపాయి ?

పేరు : " స్వతంత్రభారతి "

ఆ పాపాయి చుట్టూచూడండి!

యాటంబాంబుల పిశాచాలు

ఒకరిమీద ఒకరు యుద్ధానికి లేస్తున్నారు!

ఈ యాటంబాంబులవారికి

మన చిట్టిభారతి

శాంతి పాఠాలు నేర్పుతుందా!



# పిల్లల ప్రతిజ్ఞ

- లవణం -

మనకు స్వాతంత్ర్యదినం జనవరి 26. పూర్వం మనదేశాన్ని ఇంగ్లండురాజు పరిపాలించేవాడు. ఆ ఇంగ్లీషువారిని మన దేశంనుండి పొమ్మని గాంధీతాత పెద్ద ఆందోళన ప్రారంభించాడు. అప్పుడు, 1930 జనవరి 26 నుండి ప్రతీసంవత్సరం జనవరి 26 న మన దేశానికి స్వరాజ్యం తెస్తామని ప్రతిజ్ఞ తీసుకుంటూ ఉండేవాళ్లం.


మన నాన్నల, అమ్మల, అన్నల, అక్కల కృషి కారణంగా 1947 ఆగష్టు 15 న స్వరాజ్యం సంపాదించుకున్నాం. అప్పటినుండీ మననాయకులందరూ మన దేశాన్ని ఎలా పరిపాలించాలి అని ప్లానులు వేస్తున్నారు. ఈవాళ మనదేశం స్వతంత్ర సహకార ప్రజాస్వామిక రాజ్యమని తన నీతిని ప్రకటించుకుంటోంది.



ఇటువంటి సమయంలో మనకు కలిగే ఆనందానికి అంతు లేదు. కాని మనం ఈసమయంలో ఒకవిషయం గుర్తుంచుకోవాలి. ఇదివరకు జనవరి 26 న స్వరాజ్యం తెస్తాం అని ప్రతిజ్ఞచేసినట్లే యిప్పుడుకూడా మనం ప్రతిజ్ఞ చెయ్యాలి, అదేమిటో తెలుసా?

మన గాంధీతాత పదే పదే చెపుతూ ఉంటేవాడు, పిల్లలు కల్లా కపటం ఎరుగని సత్యమూర్తులని.

అయితే మనం యిప్పుడు తీసుకోవలసిన ప్రతిజ్ఞ ఏమిటి? మన రాజ్యాంగ విధానంలో ఏజాతివారైనా, ఏమతంవారైనా, ఏకులంవారైనా సరిసమానం అని ఉంది. కాని మన తల్లి తండ్రులు మనల్ని అందరితోటీ కలవనిస్తున్నారా? లేదు. పిల్లలందరూ ఒకటే. మన పెద్దలు "నువ్వు ఫలానా కులం! వాడు ఫలానా మతం" అని చెపుతున్నారు కాబట్టే మనం వేరు వేరు అనుకుంటున్నాం. నిజంగాచూస్తే పిల్లలందరూ ఒకటే. నీకూ, నాకూ 'బాల' చదవాలనీ, మిఠాయి తినాలనీ, కొత్తబట్టలు కట్టుకోవాలనీ, మంచి ఆటలు నేర్వాలనీ ఎలా ఉంటుందో అందరి పిల్లలకీకూడా అలాగే ఉంటుంది. అందుచేత పిల్లలందరం ఒకటే. అందరి పిల్లలతోటి కలసి ఆడుకుందాం. కలసి పాడుకుందాం. పిల్లలమైన మనం అందరితోనూ కలసి మెలసి ఉంటూ ఉంటే పెద్దవాళ్లం అయిన



తరువాతకూడా అందరం కలసేఉంటాం. మనలో మనకి ఇప్పుడు తేడాలు లేకపోతే అప్పుడూ ఉండవు,


గాంధీతాత ఆశించిందికూడా అదే. మనం పిల్లలం అందరం సమానంగా. ఒకటిగా ఉండాలని.

మనదేశాన్ని రిపబ్లిక్‌గా చేసుకునేటప్పుడు మనం చేయవలసిన ప్రతిజ్ఞ :

**"పిల్లలందరూ ఒకటే"**

ఎవరైనా నువ్వు ఎవరుఅంటే నేను భారత్ బాలుణ్ణి అనాలి. అమెరికా పిల్లలనిగాని, ఇంగ్లండు పిల్లలనిగాని మరియే యితర పిల్లలనిగాని నువ్వుఎవ్వరు అంటే నేను ఫలానాదేశం బాలుడిని అంటారు. అలాగే మనల్ని ఎవరైనా అడిగితే నేను భారత్ పిల్లడిని అనాలి. తెలిసిందా? అంతేగాని నేను ఫలానా కులం, ఫలానామతం అనకూడదు. అదేమన రిపబ్లిక్ యిండియా ఆశయంకూడా, కాదూ! యిప్పుడు మనం స్వతంత్ర భారతదేశ పిల్లలమేకాక రిపబ్లిక్ ఇండియా పిల్లలం.

---




## క్రికెట్

వికెట్ కీపర్ : "ఔట్ !"

ఆటగాడు : ఏదీ ? బంతి ఏదీ ?

వికెట్ : ఇదుగో ! నా నోట్లోంచిదూరి నా పొట్టలోవుంది !


ఆటగాడు : ఇంకానయం ! నన్ను మింగలేదు !

# రైలుబండిలో
# కిటికీనుంచీ



పచ్చని జండా ఊగిందీ
రైలింజను కూ తేసిందీ
'ఘుప్పు ఘుప్పు' మని కదిలిందీ
'ఝుల్ ఝుల్ ఝుల్' మని
సాగిందీ
'థడ్ థడ్' పరుగే తీస్తోంది
బలే వేగముగ పోతోందీ॥
చెట్లూ చేమలు గుట్టలు
చర చర దూసుకుపోతున్నాయ్!
ఎన్నో విచిత్ర వస్తువులన్నీ
ఎంతో దూరం కనిపిస్తాయి
గబ గబ దగ్గర కొస్తాయీ
కనపడకుండా పోతాయి॥
దూరపుకొండల కొనలందంతా
పారాడే ఆబుల్లి జంతువులు
తారాడే గొఱ్ఱెలమందలా?
ఒకేరీతిగా ఒకేపచ్చగా
ఊరిసరసనే ఈవరసంతా
పరువులు తీసే పంటపొలాలా?॥
అదుగో! ఏదో, వూరొచ్చిందీ
ఇదిగో! దేవునిగుడి ఏదో,
అదుగో! గొడ్లను తోలుకుపోయే
పాలేళ్ళు ఆపిల్లలందరూ
ఎంతచక్కగా పోతున్నారు
ఇటుచూస్తూనే నవ్వుతున్నారు!

రచన : తెన్నేటి అహిల్యాదేవి.



****** # చెట్ల స్వరాజ్యం ******

రచన : నాగవోలు వెంకట అప్పారావు (పుర్లి గ్రామం)

స్వతంత్రరాజ్యం
మా దేనోయ్
స్వరాజ్యమంటే
మా దేనోయ్-
మారాజ్యంపై
ఆధారపడని
వారేయుండరు
విశ్వములో
ఆహారానికే
అనుకోకండి,
బట్టలకోసమె
అనుకోకండీ,
వంటచెఱకుకే
అనుకోకండీ,
కాగితాలకే
కాదుసుమండీ,
అన్నిటికీ
మా ఆధారం
చెప్పకున్న
సిగౌతుందేమో
—రబ్బరమ్మమా
రాజులపిల్ల.
పరోపకారం
పరమధర్మమని
భావించుట మా
జాతికి నీతి.
అందుచేతనే
మా రాజ్యానికి
పేరువచ్చినది
భళాభళి-
చెట్టులేని దే
ీవమె లేదు
చెట్టులేని దే
జగమే లేదు:
గింజలు తింటాయ్
కోడి సానులు
గ్రుడ్లను పెడ్తాయి-
పచ్చికమేస్తాయ్
పాడి యావులు
పాలను యిస్తాయి.
మొత్తానికి మా
రాజ్యం లేందే
జీవజగతి లేదు !
దూలంవాసం
ద్వారబంధం
మా రాజ్యంలోవి.
గోనెలు చాపలు
మేలి తివాసులు
మా రాజ్యంలోవి.
పరుపూ మంచం
పట్టెతో సహా
మా రాజ్యంలోవి.
చేటా జల్లెడ
చీపురుకట్టా
మారాజ్యంలోవి.
మందులు మాకులు
నూనెలుకూడా
మారాజ్యంలోవి.
పాన్ బీడీ
చుట్టా సిగరెట్
మారాజ్యంలోవి.
కాఫీ కోకో
యిడ్లీ సాంబార్
మారాజ్యంలోవి.
పచ్చని రాజ్యం
మా దేనోయ్
ప్రభుత్వమంటే
మా దేనోయ్!
స్వతంత్రరాజ్యం
మా దేనోయ్
స్వరాజ్యమంటే
మా దేనోయ్ !

# * బలే వింత చెట్టు! *




బాలా! ఈ చెట్టు కొమ్మలమీద ఎన్నెన్ని వస్తువులున్నాయో వాటి పేర్లు తెలుసా? చెట్లవలన ఉపయోగం నీవు బాగా తెలుసుకో!

# చంపవలెను--కూడదు!

రచన: టి. బి. కె. నాయుడు (బారువ)

బాలా!

చంపవలెనా? చంపకూడదా? ఈకథ చదివితే మీకే తెలుస్తుంది.

అనగా అనగా బారువ అనే గ్రామంలో వెంకడు అనేవాడున్నాడు. వాడు మేకల్ని తోలుకుంటూ వుంటాడు. ఊరిబైట చెరువుగట్టు దగ్గర నాగస్వరం వూదుతూ కూర్చున్నాడు.

వెంకడు నాగస్వరం బాగా వాయిస్తాడు. ఆస్వరం విని, దగ్గరగా వున్న పుట్టలోని నాగుపాము పైకి వచ్చింది. ఆపాముని వెంకడు చూడలేదు. కొంత సేపటికి, ఆపాము అలా వచ్చి వచ్చి బుస్సని పడగ ఎత్తి వెంకడి ఎదురుగా నిలుచుంది. వెంకడు నాగస్వరం వూదడం మానేస్తే పాము తనని కరుస్తుందేమో! అంచేత గుక్క వదలకుండా ఊదుతున్నాడు.

ఇదంతా ఒక గరుడ పక్షి చూసింది. రయ్ మని వచ్చి నాగుపాము పడగమీద తగోనళ్లతో రక్కింది. నాగుపాము చప్పున పుట్టలోనికి పారిపోయింది. మన వెంకడు బ్రతుకు జీవుడా అని ఇంటికి పారిపోయాడు.

ఆమర్నాడు వెంకడు ఆస్థలంలో కూర్చోకుండా ఇంకో చోట కూర్చున్నాడు. ఎదురుగా కొంత దూరంలో నాగుపాము పుట్ట కనిపిస్తోంది. చిత్రం! ఆపుట్ట మీద గరుడ పక్షి వ్రాలివుంది. పుట్టలోని నాగుపాము, ఆగరుడ పక్షి కాళ్ళుపట్టుకొని పుట్టకన్నంలోనికి లాగుతోంది. గరుడపక్షి బైటకిలాగుతోంది!

తనకు సహాయం చేసిన గరుడ పక్షికి అపాయం కలుగుతోందని వెంకడు గ్రహించాడు. వెంటనే తన కర్రతో ఆనాగుపాము పడగ మీద ఒక్కటి వేశాడు. తన పట్టు వదలి పుట్టలోనికి పారిపోయింది.

నాగుపాముకి బలే కోపం వచ్చింది! ఎలాగైనా వెంకడ్ని



పొడిచి చంపాలని చూస్తోంది.

ఆమర్నాడు వెంకడు మామూలుగా నాగస్వరం వూదుకుంటూ ఇంకోచోట మేకల్ని కాస్తున్నాడు. ఎక్కడినుండి వచ్చిందో ఆపాము బుసకొట్టుకుంటూ వెంకడి ఎదురుగా వచ్చింది. ఇంతలో గరుత్మంతుడు ఆకాశం మీంచి చూసి, రంయ్‌మని దిగి తన కాళ్లతో ఆ నాగుపాముని ఆకాశం మీదికి ఎత్తుకొనిపోయాడు. వెంకడు, తనని రక్షించిన గరుడపక్షి ఉపకారానికి మెచ్చుకుంటూ ఇంటికివచ్చాడు.

ఆనాగు పాముకనిపిస్తే దానిని చంపాలా? కూడదా?

---

**తెలుసా**

గాంధీతాత చనిపోయిన తేదీ జనవరి 30.

ఆరోజున గాంధీతాతని తలుచుకొని ప్రార్థించు.

# ఇంటికి సహాయం అంటే

## అబ్బబ్బ ! తలనొప్పి !

బాలా! ఇది చదువు! నీ తలనొప్పి పోతుందిలే!

మన దేశానికి స్వరాజ్యం వచ్చింది. మన ఇల్లూ ఒక చిన్న [illegible]జ్యమే [illegible]దా! భారత దేశా[illegible] గాం[illegible] [illegible]నెహ్రూ [illegible]ల్. పటేల్ మొదలగువారు. అలాగే మన ఇంటికి నాయకులెవరో తెలుసా? మన తల్లి తండ్రీ!

[illegible] ఎలా [illegible]తే [illegible] దేశం మంచి కోసం వాళ్లు పనిచేశారో, [illegible] తల్లి [illegible] పిల్లల మంచి కోసం పాటుపడతారు. పిల్లలను క్రమ శిక్షణలో విద్యాబుద్ధులు కరిపించడం తండ్రి వంతూ, సరియైన ఆహార వసతులు కల్పించి పిల్లల ఆరోగ్యం కోసం సహాయపడడం తల్లివంతు. ఇంత కష్టపడి వాళ్లు పిల్లల్ని పోషిస్తూ ఉంటే, పిల్లలు హాయిగా తిరక్కుండా కొద్దో గొప్పో [illegible]మకు వీలు [illegible] సహాయం వా[illegible]కి చేయడం న్యాయం. ఏమంటావు?

ఇంటికి సహాయపడ దల్చుకున్నవాళ్లు మొదట వాళ్లపని వాళ్లు చేసుకోడం నేర్చుకోవాలి. అంటే తన శుభ్రత, ఆరోగ్యం, చదువు మొదలైనవాటికి ఇతరులకు శ్రమనివ్వక తాము చూచుకోడం శ్రేయస్కరం. చెల్లెళ్ళు వాళ్ల జడలు వాళ్లే వేసుకోలేక పోతే ఇతరుల జడలు ఎల్లా వేస్తారు?

కొందరిళ్లల్లో కుర్రాళ్లు బడినుంచొచ్చి ఎక్కడి పుస్తకాలు అక్కడే పారేసి ఆడుకుంటారు. మర్నాడు, "అమ్మా పెనసలు పోయిందీ-పుస్తకం పోయిందీ"






అంటూ తల్లిదండ్రులను బాధ పెడతారు.

అసలు యింట్లో బాల బాలికలు ఎంతో సరదాగా, సంతోషంగా, చలాకీగా ఉండాలి. "సంతోషం సగము బలం" అన్నారుకదూ పెద్దలూ! అమ్మా నాన్నా చెప్పకుండానే వారికి కావలసిన సహాయం చెయ్యాలి. తలిదండ్రులు ఏదన్నా పనిచెబితే "నాకు కానీ యిస్తేకాని చెయ్యను" అని లంచం పుచ్చుకోకూడదు. పండుగల్లో నాకా పువ్వులగుడ్డే కుట్టించాలని చెల్లెళ్లు, నాకా సిలుకు గుడ్డే లాగూ చొక్కా కుట్టించాలని తమ్ముళ్లు తల్లి తండ్రుల్ని విసిగించడం సాధారణంగా ఇళ్లల్లో జరిగేసంగతి. అలా కాకుండా మనకి వాళ్ళు కుట్టించిన బట్టలు కట్టుకుని అల్లరిచేయక పండుగులను హాయిగా గడిపి నాన్నా అమ్మలను సంతోష పెట్టాలి.

గొప్పవాళ్ళిళ్ళల్లో సులభంగా బాల బాలికలు చేయగల పనులకే బంట్రోతులను నియమిస్తారు. ఇల్లూడ్చడం, సర్దడం, పక్క వేయడం మొదలైన పనులు పిల్లలు సులభంగా చెయ్యొచ్చు. ఇంకా చెల్లెళ్ళకీ తమ్ముళ్ళకీ తలలకి నూనెరాసి స్నానం చేయించి తమతోపాటు బడికి తీసికెళ్ళడం మొదలైన పనులు చేయడం మనవిధియని తెలుసు



కోవాలి. ఎవరైనా యింటికొస్తే చాప వేసి 'కూర్చో' మని మర్యాద చెయ్యాలి. ఆడవాళ్ళొస్తే కుంకం బొట్టుపెట్టి తాంబూలం యివ్వడం బాలికలు చేయాలి. అప్పుడు 'ఈ అమ్మాయి ఎంత బుద్ధిమంతురాలమ్మా!' అను కుంటారు. అంట్లు తోమిన తరువాత వాటిని తొల్చిపెట్టి అమ్మకి సహాయం చెయ్యాలి. ఎవరిల్లన్నా శుభ్రంగా చక్కగా లేకపోతే ఆతప్పు ఆయింటి పిల్లల మీదికే వస్తుంది. అలా మనం అవమానం పడతామా? ఎప్పటికప్పుడు కాగితపుముక్కలు ఇవి అవి అన్నీ తీస్తూ చూడడానికి ఇల్లెంతో ఇంపుగా ఉన్నట్టు చేయడం నేర్చుకోవాలి. ఈ విషయంలో చెల్లెళ్ళూ తమ్ముళ్ళూ ఏకీభావం కావాలి అంతే కాని ఎప్పుడూ ఏదో తిట్టుకుంటూ మారామచేసి తలిదండ్రులను విసిగించడంలో ప్రవీణత వహించిన సోము విరళ సంగతులు మనకు తెలిసినవే. తెలిసుండీ, చదివీ మనం అలా చేస్తామా! అప్పుడప్పుడు ఏడుస్తున్న మా చెల్లి నెత్తుగుని దానికి కావలిసినపనిచూసి, ఏడ్పుతగ్గించి రాత్రి గోరుముద్దపెట్టి ఉయ్యాలలో జోకొట్టి నిద్రపుచ్చి మా అమ్మ శ్రమని తగ్గిస్తూ సహాయంగా ఉండడం నాకు బలే యిష్టం. పాలు పెరుగు మొదలగునవి పోయించుకోడానికి అమ్మ వంటింటిలోంచి వీధులో కొచ్చుతట్లు శ్రమివ్వక, ఆ పనులు తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ చేసి అమ్మకి తోడ్పడాలి. చాకలి పద్దు వ్రాయడం, కాఫీ పెట్టడం అన్నం పెట్టే ముందు విస్తళ్ళూ కంచాలు వేసి మంచినీళ్ళు పీటలు పెట్టడం- ఇలాంటి పనులనుచేసే బాలబాలికలు చూస్తే అందరి తలిదండ్రులకు ఇష్టమేకదూ!

ఎప్పుడు ఏపని చెప్పినా



'నేను చదువుకోవాలి' నేనాడుకోవాలి, నాకు బోలెడు పనులున్నాయి, అని చెప్పే మొండి బాలల సంగతి మనం బాలలో చదివేయున్నాము. ఆటా పాటాకి, చదువూ సంధ్యాకి వేళా పాళాలున్నాయి కదూ! ఇంటి పనిచేస్తూ బాగా చదువుకుని, మహా బాగా ఆడుకుని పాడుకుంటూ క్లాసులో ఫస్టుమార్కులు తీస్తేనే గొప్ప. అంతేగాని ఇంట్లో చెప్పిన పనులు చేయకుండా అమ్మా నాన్నలకు సంతోష పెట్టలేని చదువెందుకూ! అందుకే 'తల్లి దండ్రులమీద దయలేని పుత్రుడు పుట్టనేమి వాడు గిట్టనేమి, అనే వేమన పద్యం మన అందరూ చదువుకోలేదూ.

'ఇంట గెలిచి రచ్చ గెలువు' మన్నట్టు మనం ఇంట్లో పనులు చేసి తలితండ్రులచేత మెప్పుపొందుతే వారి ఆశీర్వచనమువలన మనం మున్ముందు దేశానికి సహాయపడతాం. మీరుకూడా అలాచేస్తారు కదూ!

రచన: బాలానంద సంఘం వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి పొందిన హుండి సేతుచెల్లి (మదరాసు)

## దస్తూరీ

టీచరు :–నీ దస్తూరి బొత్తిగా బాగుండలేదు. బాగా విడి విడిగా వ్రాయడం నేర్చుకో.

బాలుడు :–బాగా రాస్తే మీకు తప్పులన్నీ కనిపిస్తవండీ!

## ఆవకాయ

డాక్టరు (రోగితో) :–జబ్బు నిమ్మళించేవరకు నువ్వు ఆవకాయను కళ్లచూడ కూడదు.

రోగి :–పోనీండి. కళ్లుమూసుకొనే తింటాను.

## స్వర్గం

ఒక బడిలో—

టీచరు :–బాలలారా! మీలో ఎందరికి స్వర్గానికి పోదామని వుంది?

(రామయ్యతప్ప మిగిలిన వారందరూ చేతులెత్తారు.)

టీచరు :–రామయ్యా! నీకు స్వర్గం ఇష్టంలేదా?

రామయ్య :–స్కూలు వదిలిపెట్టగానే మీ అమ్మ తిన్నగా ఇంటికి రమ్మంది. స్వర్గానికి రాను.

—యం. జయలక్ష్మి (మదరాసు)


# కోతి చేష్టలు

బాలలూ! మనమేదైన నవ్వు పుట్టించే పని చేస్తే 'కోతి చేష్టలు' అంటారు. కోతి చేష్టలు అంటే ఏమిటో ఈక్రింది కథలు చదివితే మీకే అర్థమౌతుంది.

## క్షౌరం

పూర్వకాలంలో ఒక ధనవంతుడున్నాడు. అతనొక కోతిని గారాబముగ పెంచుతున్నాడు. రోజూ ప్రాతఃకాలమున అతను క్షవరము చేయించుకొంటున్నాడు. కోతి రోజూ తన యజమాని క్షవరము చేయించుకోడం చూస్తూనే వున్నది.

ఒక రోజున ఏమయిందంటే మంగలాడు కత్తి అక్కడే మరచిపోయి ఎక్కడకో వెళ్లాడు. వాళ్లింట్లో ఒక పిల్లి ఉండేది. ఇదే సమయమని కోతి పిల్లిని గట్టిగా పట్టుకొని టేబులుమీద వున్న సిరాబుడ్డి తీసికొని దూరంగా పోయి కూర్చుంది. కూర్చుని ఏమి చేసిందో తెలుసా! ఒక చేత్తో పిల్లిని గట్టిగ పట్టుకొని సిరా దాని మొహానికిపూసి కత్తితో గీకడం మొదలు పెట్టింది! ఇంకేముంది! పిల్లి చేసే గోలకి యింట్లో వున్న వారంతా పరుగెత్తుకుని వచ్చిచూసేరు. చూస్తే ఏంకనిపించింది?—చిత్రం—విచిత్రం!




# సిపాయి కోతి

పూర్వ కాలంలో చాలా కోటలుండేవి. ఇప్పటిలాగ కాకుండ ఆకోట బురుజులపైన శత్రువులొస్తే ప్రేల్చుటకుఫిరంగు లమర్చేవారు. అందులో మందుకూరి నిప్పంటించేసరికి అది ప్రేలేది.

ఒక కోతి ఇదంతా చూసింది. ఒక రోజున ఒక సిపాయి ఫిరంగిలో మందుకూరి ఎందుకో బయటకు వెళ్లాడు. ఇదే సమయమని కోతి అక్కడ ఉన్న అగ్గిపెట్టితో ఫిరంగిని వెలిగించి ఏమిజరుగుతుందో అని ఫిరంగి చివరకువెళ్లి లోపలికి చూస్తోంది. ఇంకేముంది! మందు ప్రేలడము కోతి ముక్కముక్కలై చచ్చిపోవడము ఒకేసారి జరిగింది!

కాబట్టి బాలలూ! మీరెప్పుడు కోతిచేష్టలు చేయకండి.



## కోతి సామెతలు

కోతికి కొబ్బరికాయ దొరికినట్లు!

కోతిపుండు బ్రహ్మరాక్షసి!

# తాత - కోతి

అనగనగా ఓ తాత!
ఆ తాతకు గలదొక నాతి!
పెంచబడెను ఆమెతో
అందమైన ఓ చిన్న కోతి!

♦ ♦ ♦

రోజూ తినును బువ్వ!
ఆడిపించును దానినవ్వ!
తాతా అవ్వా మచ్చికతోను
పెంచుచుండిరా కోతిః!

♦ ♦ ♦

అన్నీ గలవుగానీ...
కోతికిలేదు జంట!
అందికే విచారమంట!
పట్టణమున కాకోతి
పయనమయ్యెను
తాతతో!

♦ ♦ ♦

పోగా పోగా చూచెను!
తనకొక చిన్నపిల్లని!
పెండ్లాడనెంచి
దరికి పోయెను పొంచి!

♦ ♦ ♦

అంతనాకోతి...
ముట్టబోయెనా పిల్లనీ!
పట్టబోయె నామె కాళ్ళని!
లాలించబోయె నాపిల్లనీ!

♦ ♦ ♦

అంత నాచిన్నపిల్ల!
కొట్టెను. కోతికి జెల్ల!
జెల్లతో దాని ఒల్లు
ని, మోసుకుపోయెను కాళ్ళు!

రచన [illegible] కా[illegible]
(ఇచ్ఛాపురం)



కోతి చేష్టలుకి — రచన : యం. వి. ఎస్. శాస్త్రి (కాకినాడ)

# లటుకు ! చిటుకు.



లటుకు :- ఒరే చిటుకూ! నిన్న మానాన్న సిలోను వెళ్ళాడు తెలుసా?

చిటుకు :- ఔనురా! మానాన్నకూడా నిన్ననే సెలూనికివెళ్లేడు.

◆ ◆ ◆

చిటుకు :- మాబావ నిన్న నల్లటి కారు కొన్నాడు. ఎంతబాగుందనుకున్నావూ?

లటుకు :- గోడనున్న మేకులు వూడదీయడానికి మా బావకూడా ఒక నల్లటి కారు కొన్నాడు నిన్ననే.

◆ ◆ ◆

(ఒకనాడు సాయంత్రం లటుకు చిటుకు షికారుగా ఒక వరిచేనుపక్కకి వెళ్లేరు.)

చిటుకు :- ఒరే! ఈక్రాపు (Crop) ఎంతబాగుందిరా?

లటుకు :- పోవోయ్! నాక్రాప్ కన్నానా (అని తన తలవెంట్రుకల్ని చూపుతాడు.)

కూర్పు : కలగ సుబ్రహ్మణ్య శాస్త్రి (పాట్నా)

కూర్పు : "మాధవరావు" (మదరాసు)

ఎవరి బుగ్గలేనా ఎత్తుగావుంటే వాటిని "బూరెబుగ్గ"లంటాము. అంటే బూరెల్లాంటి ఎత్తైనబుగ్గలన్నమాట. దీనినే ఉపమానం అంటాం. మన తెలుగుభాషలో చక్కని ఉపమానాలు, సామెతలు వున్నాయి అలాగే, కొన్ని "న్యాయాలు"కూడా వున్నాయి. వాటిని గురించి తెలుసుకో.

## 1 కాకతాళీయ న్యాయము

తాళ అంటే తాటిచెట్టు. కాకము అంటే కాకి. ఒక తాటి చెట్టుమీద ఒక మంచి తాటిపండువుందట. అది బాగా పండివుంది: ఏ నిముషానికి రాలి క్రిందపడుతుందో అని కొందరు బాలురు ఆశతో చూస్తున్నారు. ఇంతలో ఒక కాకి ఆ తాటిచెట్టుమీద వాలింది. ఆసమయానికే తాటిపండు క్రిందకు రాలింది. "బలే! కాకి వాలినందున తాటిపండు రాలింది" అని ఒకరన్నారు. నిజానికి ఆ తాటిపండు ఆ నిముషానికి రాలవలసివుంది గనుక రాలింది. కాని కాకి వాలినందున రాలడంలేదు. కాకివాలిందిగనుక తాటిపండు రాలిందిఅని అనడం ఒక అలవాటు. అదేవిధంగా ఒకరింట్లో ఒక పెంపుడుకుక్క వుంది. ఆ కుక్క ఎందుకో మొఱిగింది. ఆ సమయానికే వంటింట్లో అమ్మకి తేలుకుట్టింది కుక్క మొఱిగిందిగనుక తేలుకుట్టింది అంటే ఎలాగో ఈ న్యాయమూ అలాగే.


## 2 కరతలామలక న్యాయము

ఆమలకము అంటే ఉసిరికాయ. కర అంటే చెయ్యి.

చేతిలోవున్న ఉసిరికాయ వంటిది అని దాని పూర్తి అర్థం. మన అరచేతిలో వుసిరికాయవుంటే ఎంత సులభంగా అది తినగలమో అంతసులభమైనది అని అర్థం. 'ఈ పని సులభమైనది' అని చెప్ప డానికి ఈ మాట వుపయోగిస్తారు.

## 3 మార్జాల కబళ న్యాయము

అనగా అనగా ఒక పిల్లి. ఆ పిల్లి ఎప్పుడూ నట్టింటిదగ్గరే వుంటుంది. ఎవరు విస్తరివేసుకొని భోజనానికి కూర్చున్నా వాళ్ల ఎదురుగాకూచొని చూస్తూవుంటుంది. భోజనానికి పప్పూ అన్నం కలుపుకొని ఒక్కొక్కముద్ద చేత్తోతీసేసరికి, ఆ పిల్లి ఆ ముద్ద తన కోసమే తీస్తున్నామనుకొని చూస్తూవుంటుంది. కాని, ఆ ముద్ద మన నోట్లోకేవెళుతుంది. పిల్లి నిరాశచెందుతుంది. మళ్లీమనం ఇంకొక ముద్ద తీయగానే మళ్లీ ఆ ముద్ద తనకోసమే అనుకుంటుంది. అలాగ మనం తింటున్న ప్రతీముద్దా తనకే అన్న భ్రమకే మార్జాలకబళ న్యాయం అంటారు. మార్జాలం అంటే పిల్లి ; కబళం అంటే ముద్ద,



## పిస్తోలుతో ఢాం!

బాలా! ఈ పిస్తోలులో ఒక గమ్మత్తువుంది. దీనితో "ఢాం" అని పేల్చి, పిస్తోలుని త్రిప్పి చూస్తే ఒక చిలక కనబడుతుంది. ఎటువైపు తిప్పితే చిలకవస్తుందో నీవే చూచుకో!

# పేర్ల కథలు

కర్త ........ శాస్త్రి


బాపు

పూర్వం! అంటే చాలా పూర్వం కొన్ని వేల యేళ్ళక్రిందట ఒక అడవిలో ఒక మునీశ్వరుడు ఉండేవాడు. అతనికొక కొడుకు. ఆకొడుకు చిన్నప్పటినుంచీ చదువూ సంధ్యలూ లేక కోయ పిల్లలతో స్నేహాలు చేస్తూండేవాడు. ఆకోయవాళ్లు వాళ్లుచేసే దొంగతనాలూ దారులు కొట్టడాలూ అన్నీ ఈమునికొడుక్కి కూడా నేర్పేసారు. తండ్రి ఎన్నిమార్లు వద్దని చెప్పినా వినకుండా కొడుకు కోయస్నేహాలు ఎక్కువ చేసేసుకున్నాడు. దొంగతనాలు చెయ్యటంలోనూ దోపిడీలు దోచటంలోనూ నేర్పు సంపాదించాడు. ఇతన్నిచూచి కోయరాజు చాలా మెచ్చుకొనేవాడు. ఆ కోయ రాజుకి ఒక కూతురుంది. ఆకోయ రాజ్యంలో అందర్లోకీ చాలాబాగుంటుంది. మునికొడుకు ఆపిల్లనీ ఆపిల్ల ఇతన్నీ చూచుకున్న దగ్గర నుంచీ వాళ్లకి ఒకవిధమైన ప్రేమ బయల్దేరింది. ఇద్దరూ కలిసి మాట్లాడుకుని పెళ్లి చేసుకుందామనుకున్నారు. కోయరాజుకి మునులపిల్లాడు అల్లుడుగా వస్తున్నాడంటే బలేసరదాకదూ! అందుచేత సంతోషంగా పెళ్లిచేస్తానన్నాడు.

ఈసంగతి మునికి తెలిసింది. ఇంటికివచ్చాక కొడుక్కి బాగా బుద్ధి చెప్పాలనుక్కున్నాడు. కాని కొడుకు ఇంటికి రావటమే మానేసాడు. మునికి కొడుకేమయ్యాడో నని భయంవేసింది. ఒకరోజున ఆకోయరాజు ఇంటికి వెళ్లి అక్కడున్నవాళ్లతో మా అబ్బాయి ఉన్నాడా? అని అడిగాడు. లోపల ఉన్నాకూడా లేడని చెప్పారు వాళ్లు. ఎవరైనా వచ్చి అడిగితే అల్లాచెప్పండని

అంతకుముందే చెప్పి ఉంచాడు. హాయిగా కోయరాజు కూతుర్ని పెళ్లాడి కులుకుతున్నాడు, అని ఆచుట్టు ప్రక్కల ఉండేవాళ్లు చెప్పారు. సరే ఇంకనాకు వాడిని చూసేయోగం లేదేమో అనుక్కుని పుట్టెడు బెంగతో ముని ఇంటికి వచ్చేసాడు. ఆ బెంగతో మంచంపట్టి కొంతకాలానికి ఆముని చచ్చిపోయాడు.

కోయరాజు కూతుర్ని పెళ్లాడాక మునికొడుకు దొంగల నాయకుడయ్యాడు. దొంగల ముఠాలన్నీ ఇతడు చెప్పినట్టు విని మంచి మంచి దొంగతనాలు చేసుకు వస్తూండేవారు. కొంత కాలానికి దొంగల నాయకుడికి ఒక కూతురు పుట్టింది. ఇల్లా ఉండగా కోయరాజు చచ్చిపోయాడు. ఆకోయరాజుకి కొడుకులెవ్వరూ లేకపోవటం వలన కూతురు మొగుడైన దొంగల నాయకుణ్ణే కోయరాజుగా చేసారు. కోయరాజునే కోయదొర అనికూడా పిలుస్తూంటారు. కోయరాజయ్యాక సైన్యంతో చిన్న చిన్న గ్రామాలమీదకి యుద్ధానికివెళ్లి చాలా గ్రామాలు జయించాడు. తనుకూడా చాలా రాజ్యం పరిపాలిస్తూ




న్నాడు. యుద్ధాల్లో చాలామంది ప్రజలుచచ్చిపోతూంటే కోయరాజుకి భలేసరదాగా ఉండేది. ఇల్లా కొన్నియేళ్లు గడిచాయి. కోయ రాజు కూతురు పెద్దదయింది. పెళ్లిచెయ్యాలి. తండ్రికేమో బ్రాహ్మణపిల్లాడికి ఇవ్వాలనుంది. కాని, తల్లికిమాత్రం చక్కని కోయవాళ్ల అబ్బాయికి పిల్లనిచ్చి పెళ్లిచేస్తే బాగుంటుందని ఉంది. కాని ఎవళ్లూ పైకిమాత్రం చెప్పటంలేదు.

ఒకమాటు కోయదొర పెద్ద రాజ్యంమీదికి యుద్ధానికి వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. ఆసమయంలో వసిష్ఠుడు విశ్వామిత్రుడు అనే ఇద్దరు మహా ఋషులు ఇతన్ని చూడటానికి వచ్చారు. వాళ్లని చూసేసరికి కోయరాజుకి చాలా కోపంవచ్చింది. పెద్ద రాజ్యాన్ని జయించడానికి బయలుదేరబోయే సమయంలో సన్యాసిగాళ్లు మీకెదురుగుండా వచ్చారేమిటి! అని వాళ్లని తిట్టాడు. అప్పుడు వాళ్లు నాయ



నా! నువ్వు పుట్టినది బ్రాహ్మణ వంశం. నీపెళ్లాంచూస్తే కోయది. మీా అమ్మాయికి పెళ్లి చెయ్యాలి కదా! బ్రాహ్మణ పిల్లాడికిస్తావో, కోయపిల్లాడికిస్తావో కనుక్కుందామని వచ్చాము. మమ్మల్ని తిడతావెందుకు? అన్నారు. ఆఁ! నేను బ్రాహ్మణ్ణే కనుక దాన్ని కూడా బ్రాహ్మణ పిల్లాడికే ఇచ్చి పెళ్లి చెయ్యాలని అనుకుంటున్నాను. అన్నాడు కోయదొర. కాని, నీపెళ్లాం ఒప్పుకోదేమో! అన్నారు వాళ్లు. ఒప్పుకోక పోవటమేమిటి! అది నాకెప్పుడూ ఎదురు చెప్పదు. నా యిష్టమే దాని యిష్టం. అన్నాడు దొర. నాయనా! నువ్వు ఆడవాళ్ల సంగతి బాగా తెలుసుకోలేదు. వాళ్లికిష్టమయితే సరి, ఏమీ అడ్డు చెప్పరు. వాళ్లకిష్టం లేకపోతే ఏమయినాసరే ఒప్పుకోరు! అందులో ఇల్లాంటి పెళ్లిళ్ల విషయాలలో వాళ్లమాటే నెగ్గితీరాలంటారు. పోనీ ఓమారు నీపెళ్లాన్ని అడిగిరా, నీకే తెలుస్తుంది. అన్నారు వాళ్లు. నా పెళ్లాం అందరిలాంటిదికాదు. అయినా అడిగి చూస్తానుండండి అని కోయరాజు పెళ్లాం ఇంటికి బయలుదేరాడు. దారిలో తనకూతురు ఒక కోయవాడితో వేళాకోళాలాడుతూ సరదాగా తిరగటంచూసాడు. చాలా కోపంవచ్చి దాని జుట్టుపట్టుకుని పెళ్లాందగ్గరకి లాక్కుపోయాడు. ఒసేవ్! దీన్నిచూసావా! ఏం



చేస్తోందో! నేను బ్రాహ్మణ పిల్లాడికిచ్చి పెళ్లిచేద్దా మనుకుంటూంటే ఇది ఆ కోయవాడితో తిరుగుతోంది. ఏడీ! వాడిని నరికేస్తాను. అని కత్తితీసాడు. ఆపళంగా పెళ్లాం అడ్డంవచ్చి, అదేంటండీ! నేనే ఆ కోయాణ్ణి దానిదగ్గర కంపాను. నన్ను మీరు పెళ్లిచేసేసుకున్నట్టు దాన్ని కూడా ఏ మునుల పిల్లాడయినా చూసి పెళ్లిచేసుకుంటాడేమో! అని ఆడిని కాపలాగా చూత్తూండమన్నాను. మన అమ్మాయిని మంచి కోయపిల్లాడికే ఇచ్చి పెళ్లిచెయ్యాలి అంది. అప్పుడు మునుల మాటలు జ్ఞాపకంవచ్చి కోయరాజు రెండు నిముషాలు ఆలోచించి అయితే, మనమ్మాయిని ఎవరి పిల్లాడికిచ్చి పెళ్లిచేద్దాం! అని గట్టిగా అడిగాడు. ఏమయినాసరే కోయపిల్లాడికే అని, అతనికంటె గట్టిగా పెళ్లాం అంది. అప్పుడు మునులన్న మాటలు నిజమే అని నమ్మి కోయరాజు వెంటనే మునులదగ్గరకు పరుగుచ్చుకున్నాడు. వెళ్లి వెళ్లి వాళ్ల కాళ్లమీద బడ్డాడు. మహాప్రభో తెలియక తప్పుచేసాను. తండ్రిని పోగొట్టుకొన్నాను. నా కింక ఈ పెళ్లాం పిల్లలూ సంసారం రాజ్యం ఇవేవీ అక్కరలేదు. ఇంతకు ముందు నేను చేసిన పాపాలు చాలా ఉన్నాయి. అవి అన్నీ పోయేటట్టు, నాజన్మ తరించేటట్టు నాకేదయినా మంచి మార్గం చూపించాలి మీరు. అని ఏడవటం ప్రారంభించాడు. అప్పుడా మునులు లే! నాయనా! నిన్ను మంచి మార్గంలోకి త్రిప్పటానికే మేము వచ్చాము. ఇదిగో ఈ మంత్రాన్నికొన్ని కోట్లమార్లుకూర్చున్నచోటునుంచి లేవకుండా జపిస్తూ తపస్సు చెయ్యి. అని తారక మంత్రం ఉపదేశించి వాళ్లు వెళ్లిపోయారు.

అంతే ఇంక పెళ్లాంలేదు పిల్లాలేదు. ఆకలీలేదు. నిద్రాలేదు. ముమ్మిడివరంలో ఇప్పుడున్న బాలయోగిలాగ కూర్చునచోటునుంచి కదలకుండా తపస్సు ప్రారంభించాడు. కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. శిష్యుడేంచేస్తున్నాడో చూద్దామని వశిష్ఠ విశ్వామిత్రులు మళ్లీ వచ్చారు. వస్తే అక్కడెవ్వరూ

లేరు. ఆదగ్గరలో ఒక 'వాల్మీకం' అంటే పాముపుట్ట, మాత్రం కనుపించింది. చూడటానికే భయంవేస్తుంది. అప్పుడామునులు దివ్యదృష్టితో ఆలోచించి చూడగా, ఆకోయరాజు అప్పుడే అక్కడే అల్లాగే కూర్చుని తపస్సు ప్రారంభించాడనీ, కొంతకాలానికి చెదపురుగులు అతని మీద చిన్న చిన్న పుట్టలు కట్టడం ప్రారంభించాయనీ, క్రమక్రమంగా ఆపుట్టలన్నీ ఒక పెద్ద పుట్టగా తయారయిందని, ఆ పుట్టలో కోయరాజున్నాడనీ, ఆపుట్ట తమ ఎదురుగుండా ఉన్నదేఅనీ ఇదంతా ఆ దివ్యదృష్టి వలన తెలుసుకున్నారు. సరే అని దానిదగ్గరగావెళ్లి వసిష్ఠుడు తన కమండలంలోని నీళ్లు కొన్ని మంత్రించి ఆపుట్టమీద చల్లాడు. చల్లేసరికి పుట్టంతా కరిగిపోయింది. ఆలోపల కోయరాజు ఉదయిస్తూన్న సూర్యుడులాగ ప్రకాశిస్తున్నాడు. వత్సా! గురువులం వచ్చాం. లే! అన్నారు మునులు. కోయరాజు వెంటనే కన్నులువిప్పి వీళ్లనిచూచి లేచి సాష్టాంగ నమస్కారం చేసాడు.



అప్పుడు వసిష్ఠుడు నాయనా! నీవు చాలా పతివ్రతుడవయ్యావు. వాల్మీకంలోంచి ఇవతలకు వచ్చాక నువ్వు మంచి జ్ఞానంకల జ్ఞానివి అయ్యావు. కనుక ఇటు పయిన అందరూ నిన్ను 'వాల్మీకి' అని పిలుస్తారు. నీచరిత్ర శాశ్వ తంగా ఉంటుంది. అని ఆశీర్వ దించి వెళ్లిపోయారు.

ఈవాల్మీకే ప్రపంచంలో కల్లా మొట్టమొదటి గ్రంథమయిన 'రామాయణాన్ని' సంస్కృ తంలో వ్రాసాడు. అందు కే ఇతన్ని 'ఆదికవి' అంటే మొట్ట మొదటికవి అని అందరూ అం టారు.

బాలా! మన తెనుగు భాష లో మొట్ట మొదటికవి ఎవరో అతను ఏంపుస్తకాలు వ్రాసాడో నీకు తెలుసా?!!


బాల
(పిల్లల బొమ్మల పత్రిక)
చందా సాలుకు రూ5/-
"బాల" ఆఫీసు
170, రాయపేట హైరోడ్,
మదరాసు-14.







ఆరోగ్యమే సౌందర్యం. నిశ్చింతమైన ఆరోగ్య జీవనము ప్రతి స్త్రీకి జన్మ హక్కు. ఋతుదోష నివారిణి 'అరుణ' విశ్వస నీయమైన స్త్రీజన మిత్రము. స్త్రీలకు ప్రత్యేక మగు వ్యాధులన్నింటిని పారద్రోలి వారికి ఆరోగ్య ఆనంద జీవనమును ప్రసాదిస్తున్నది. ఏబదియేండ్ల అనుభవ బలముగల 'అరుణ' మీకు అండగా నిలుచును గాక.



ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
(స్థాపితము 1898)
మద్రాసు. 17

బాలా !

ఈదిగువున 14 నల్లని ముక్కలు వున్నాయి. ఈ ముక్కలన్నీ జాగ్రత్తగా కత్తిరించి, ఒకదాని ప్రక్కన మరొకటి చేరిస్తే



ఒక ఏనుగ బొమ్మ అవుతుంది. నువ్వు అలా చేయగలవేమో ప్రయత్నించు.

పంపినవారు : చిట్టి రామారావు. వు. (పులిగడ్డ)




( అనువాదం )

జరిగినకథ:—ఒక చేపలవాడివలలో ఒక బంగారుచేప పడింది. "నన్ను వదిలేస్తే నీ పూరిగుడిసె ఒక పెద్దమేడ అయిపోతుంది. నువ్వు గొప్పవాడివయిపోతావు. కాని ఈరహస్యం ఎవరికైనా చెప్తే అంతా మాయమవుతుం"దని చెప్పింది ఆచేప. చేపలవాడు ఆచేపని వదలి ఇంటికివచ్చి, ఆరహస్యం తన పెళ్లానికి చెప్పేస్తాడు. వెంటనే తన భవనం తిరిగి పూరిగుడిసెగా మారిపోయింది! మళ్లీ వలవేశాడు. మళ్లీ చేప వలలోపడింది. మళ్లీ తప్పించుకుంది. ఆఖరిసారి వలలోపడి ఆ చేపలవాడికి మంచి ఐశ్వర్యం, ఇద్దరు కవలపిల్లల్ని ఇచ్చింది. ఆ కవలపిల్లలు పెరిగి పెద్దవాళ్లై దేశాలు చూడడానికి వెళ్లారు. అందులో ఒకడు పిరికివాడు. రెండోవాడు ధైర్యవంతుడు. ధైర్యవంతుడైన కుర్రాడు ఒక అడవిలోనికివెళ్లి, దొంగలందర్ని దాటి, మారువేషంతో ఒక కోటీశ్వరుడి ఇంటికి వెళ్లాడు. ఆ కోటీశ్వరుడి అమ్మాయిని రహస్యంగా పెళ్లిచేసుకున్నాడు. ఈ సంగతి తండ్రికి తెలిసింది. అగ్గిరాముడయాడు —ఇక చదవండి.

పాపం! ఆ అమ్మాయి తండ్రితో ఎంతో చెప్పింది. ఆ రాత్రి, అల్లుడ్ని తన్ని తోలేద్దామని గదిలోనికి తొంగిచూశాడు తండ్రి. కళ్లు చెదిరిపోయాయి. ఆ అబ్బాయి బంగారంలాగ జిగజిగ మెరిసిపోతున్నాడు!

హాయిగా మంచంమీద పడుకున్న ఆ కుర్రాడికి ఈ లోపుగా ఒక కలవచ్చింది. ఆ కలలో, తాను వేటకివెళ్ళినట్టున్న ఆ వేటలో ఒక గొప్పజాతి లేడిని తరుముతున్నట్టు. పొద్దున్న లేవగానే, ఆ కలలోవచ్చిన లేడిని ఎలాగైనా పట్టుకోవాలని వేటకు బయలుదేరాడు. పెళ్లాం ఎంత వొద్దన్నా వినకుండా బయలుదేరాడు.

అడవిలో నిజంగానే అటువంటి లేడే కనిపించింది! సరే! వెంట తరిమాడు.! ఆ మాయ లేడి దొరుకుతుందా! సాయంత్రం అయింది. చీకట్లో పారిపోయింది. ఇంక మనవాడిసంగతి చూడు.

అక్కడే ఒక గుడిసెకనబడింది. అడవిలో గుడిసెలో ఎవరుంటారు చెప్పు? ఒక మంత్రకత్తె మారు వేషంతో, ఒక ముసీలిదానిలాగ వుంది. మనవాడికి భయంగియం లేదుగా! తిన్నగావెళ్ళి తలుపు తట్టేడు.

"నాయనా! ఈవేళప్పుడు ఈ మహారణ్యంలో ఏపనుండి వచ్చావునాయనా!" అని ఆ ముసీలితొక్క అడిగింది.

"అవ్వా! ఈ చుట్టుపట్ల ఒక లేడిని చూచావా?" అని అడిగాడు.

ఇంతలో ఆ ముసీలి అవ్వ ఇంట్లోవున్న కుక్క మనవాడిని చూచి మొఱగడం ప్రారంభించింది. దగ్గరకువచ్చి మీదపడబోయింది.

"ఛీ! పాడుకుక్కా! నామీద పడతావా?" అంటూ ఒక్క తాపుతన్నేడు మనవాడు.

కుక్కకి గట్టిదెబ్బతగిలింది. అవ్వాకి కోపంవచ్చింది.

"నా కుక్కను చంపుతావట్రా భడవా!" అంటూ ఆ



అవ్వ పళ్లుఇగిలిస్తూ! ఏదోమంత్రం చదివింది. పాపం మనవాడు రాయిగామారి వూరుకున్నాడు.

ఇక్కడ తనభర్త ఎంతకీ రాలేదని ఆ అమ్మాయి అన్ని చోట్లా వెతికిస్తోంది.

ఈలోపల, ఇక్కడ మన వాడి సోదరుడున్నాడుగా! ఆ సోదరుడు తోటలో తిరుగుతూం డగా, రెండు బంగారు మొక్క లలో ఒక మొక్క వాడిపోవడం చూశాడు. తన సోదరుడికి అపాయం కలిగిందని, ధైర్యం తెచ్చు కొని వెంటనే అడవికి బయలు దేరాడు. తిరగ్గాతిరగ్గా ఈముసిలి అవ్వ గుడిసెదగ్గరకి వచ్చాడు.

అక్కడ మనిషి ఆకారంతో వున్న రాయినిచూడగానే సంగతి గ్రహించాడు.

ముసిలిది దొంగ నవ్వులు నవ్వుతూ; "హిహిహిహీ! రా! నాయినా రా! నీ కోసమే చూస్తున్నాము లోపలికిరా"— అంది.

ఈ నక్కజిత్తులు మనవాడు పోల్చేశాడు.



"నా తమ్ముణ్ణి మామూలు రూపంలోకి తెస్తావా లేక ఈ బాణంవేసి నిన్ను చంపేసేదా!" అని సింహంలాగ ఘర్జించాడు.

బాబోయ్! వీడిదగ్గర మన పప్పు ఉడకదని, ఆ ముసలిది, ఆరాతిని మనిషిగా మార్చేసింది!

సరే! ఇంకేం! ఇద్దరు అన్నదమ్ములూ, గుర్రాలెక్కి, టకటకా ఇంటికి వెళ్లారు.

తనకోసం బెంగపెట్టుకున్న భార్యనికూడా మన చిన్నవాడు వెంటా తీసుకెళ్లాడు.

ఆఖరికి అందరూ కులాసాగా వున్నారు.

---

## పంచ-దార!

రాము :-పంచదార ఎక్కడా లేదు. కరువై పోయింది!

సోము :-మా ఇంట్లో బోలెడు పంచ-దార!

రాము :-ఎక్కడిదేమిటి?

సోము :-మొన్న గాలీవానలో మా ఇంటి పంచ చూరులోంచి ఒకటే దార!

రాము :-ఓరి నీ నోట్లో బెల్లం కొట్టా! పంచదారంటే పంచలో నీటి దారనా నీ అర్థం!

— పెనుమటి అప్పలనాయుడు,
(భోగాపురం)

## ఆంధ్ర ఋషి




ఈ ఆంధ్రఋషి తనేరాబోయే ఆంధ్రరాష్ట్రానికి ప్రధాన మంత్రి అవుదామని ఆశిస్తున్నాడు. కాని అతని నెత్తిమీద ముగ్గురు ఆపదవికే కాసుకొని వున్నారు...చూడు!

సరికొత్త




బాలా!

మనకి రిపబ్లిక్ వచ్చింది కనుక ఈ కొత్త పొడుపుకథలు చెప్పుకో చూద్దాం!

## 1

శుంఠకాని పండితపుత్రుడు కంఠమెత్తితే అందరూ వింటారు...ఎవరు?

## 2

పేరులో శబ్దం, పనిలో నిశ్శబ్దం...ఎవరు?

## 3

స్వరాష్ట్రమే లేని రాష్ట్రాధిపతి...ఎవరు?

## 4

గద్దె దిగిన మృగరాజు గర్జించాడు...ఎవరు?

## 5

నల్లకళ్ల హిందీ "నక్క" నలుగురిలో పడింది...ఎవరు?


## 6

కొండలరాయుడు లంకలో కూర్చున్నాడు...ఎవరు?

## 7

రయితుబిడ్డడి అంకె శ్రీరంగంలో వినిపించింది...ఎవరు?

(జవాబు ఆఖరు పేజీలలో)




రచన: రాయచోటి రామచంద్రరావు (మదనపల్లి)

విమల తన పెద్దన్నయ్య చేతి గడియారం కొన్నప్పటినుంచి తనకూ అలాంటిది కావాలని పట్టు బట్టింది. నాన్నారు మద్రాసు వెళ్తూ నీకేం కావాలి, విమలా? అని అడిగినప్పుడు 'చేతిగడియారం' అని బదులు చెప్పింది. ఆయన ఓనవ్వు నవ్వి "పిచ్చిపిల్లా! ఇప్పటినుంచి నీకు రిష్టు వాచీలు ఎందుకమ్మా? అంటే 'కాదు కూడదు నాకు కావాలి' అని మారాం చేయడం మొదలెట్టితే ఆయన సరే తెస్తానులే అని చెప్పాడు. ఆ రాత్రల్లా విమల ఎప్పుడునాన్న మద్రాసు వెళ్లి గడియారం తెస్తాడా అని ఆలోచించుకుంటూ నిద్రపోయింది.

ఆరోజు వాళ్లనాన్న మద్రాసు నుంచి వచ్చారు. విమలకు ఒక మంచి రిష్టువాచీకూడా తెచ్చారు. సరి ఇక విమల ఆనందం చెప్పడానికి లేదు. ఆ గడియారాన్ని ఎడమచేతికి వేసుకొని ఓ అరగంట ముందే స్కూలుకు బయలుదేరింది. అది తనస్నేహితులందరికి చూపించేందుకు ఆరోజునుంచి చేతిగడియారం అందరికీ కనపడాలని, గాజుల్ని మోచేతి



వలకు నెట్టి, ఎడంచెయ్యిని వారగా వుంచేది. ఒకసారి క్లాసులో మాస్టారు యేదో ప్రశ్న వేసి దీనికి ఆన్సరు ఎవరికి తెలుసో చేతులెత్తండి, అన్నారు. జవాబు తెలిసిన వాళ్లందరూ కుడిచేతులెత్తుతారు కదూ? కాని మన విమల వాచీ అందరికీ కనపడేందుకుగాను ఎడంచేతిని అందరికంటే పైకి ఎత్తేసింది. ఇదిచూచి క్లాసు పిల్లలంతా గొల్లుమని నవ్వారు. విమలకు చాలా అవమానం వేసింది.

మరొకసారి ఇంతకంటె విచిత్రమైన సంగతి జరిగింది. ఆ దినం స్కూలు వార్షికోత్సవ సందర్భంలో విందుచేసారు. విమల చక్కగా ముస్తాబై విందుకు వెళ్లింది. అక్కడ ఫలహారాలన్ని సేవించి ఎడమచేత్తో (మరి వాచి అందరికీ కనపడాలిగా!) గ్లాసుఎత్తి కాఫీ త్రాగుతోంది. ఇంతలో ఎవరో 'విమలా! టైమెంతయింది?' అనిఅడిగారు. చేతిలో గ్లాసున్నమాటే మరచిపోయి టైము చూచేందుకు ఒయ్యారంగా చేతిని త్రిప్పింది. ఇంకేముంది? గ్లాసులో వుండే వేడికాఫీ అంతా తన సరికొత్త సిల్కుగౌను మీదికి ఒలికింది. గౌను ఖరాబయింది. వొళ్లు చుర్రుమని కాలింది. ఇదంతా చాలక అక్కడ చేరిన పిల్లలందరూ పక పకా నవ్వసాగారు. పాపం విమల దమ్మిడీ అంత మొహం చేసుకొని యేడుస్తూ ఇంటికొచ్చేసి నాన్నతో నాన్నా! నాకీ రిష్టువాచీవద్దు, అంది.

"విమలా! మీ నాన్నారు వూరికి వెళ్లే వేళయింది. లే! ఇంకా యేమిటి నిద్దరోతూ రిష్టు వాచీ వద్దు అని పలవరిస్తు



న్నావు!" అంది వాళ్ల అమ్మ. విమల కళ్లు తెరచే టప్పటికి తెల్లవారింది. "అయితే ఇదంతా కల అన్నమాట! బ్రతికాము రా భగవంతుడా! మనకా ముష్టి రిష్టువాచి వద్దు? అనుకొని విమల వెంటనే లేచి వెళ్లి "నాన్నా! నాన్నా! నాకు పాడు చేతిగడియారం వద్దు. నేను పెద్దదాన్నయిన తరువాత తీసుకొద్దురుగాని. ఇప్పటికి నాకు పిప్పరమెంటు బిళ్లలు, బిస్కత్తులు తీసుకు రండి!" అన్నది. ఒకరాత్రిలో ఈ మార్పు ఎలా వచ్చిందా అని వాళ్లనాన్న ఆశ్చర్య పడ్డాడు.



మేష్టారు: ఏమీ పెరగని ప్రదేశములను ఎడారి ప్రదేశములందురు. గోపీ! యెడారికి ఒక ఉదహరణ చెప్పుము.

గోపీ: మేష్టారూ! మీతలే ఒక ఎడారి!

—పి. ఎస్. నారాయణ (బొబ్బిలి)


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే

బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడు గారి

# బాలసంజీవిని

యీయండి.

**ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.**

వివరములకు:

డా॥ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదరు,

11 దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు,

కుంభకోణం బ్రాంచి;
నెం. 7, సారంగపాణి కోవిల్
తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి;
నెం. 15, పుగళైపిళ్ళై వీధి,
తెప్పకొలం

# పిల్లల నాటిక

# విందు

రచన

**సిద్ధాంతి మల్లిఖార్జునం**

(జనవరి "బాల"లో మీరు మొదటి మూడు రంగాలు చదివారు. మిగిలిన నాటిక చదవండి.)

## IV

[రాధ నిద్రపోయ్యేగది మంచంమీద కూర్చొని వెక్కి వెక్కి ఏడుస్తూంటుంది. సన్నగా పిల్లనగ్రోవి వూదినశబ్దం వినిపిస్తుంది కాసేపు.]

రా:-కృష్ణా, నేను లేకుండానే ఆడుకుంటున్నావా. నన్ను కూడా తీసుకొని వెళ్లవూ. ఏంకృష్ణా! మా అమ్మను చూస్తే భయం. కదలితే చంపేస్తుంది. నేనెట్లా నీదగ్గిర కొస్తాను. కృష్ణా! (గౌతమి పక్కలో పక్కకు పొర్లుతూ మూలుగుతుంది) (ఉన్నట్లుండి మురళి వూదిన శబ్దం) కృష్ణా వచ్చావా లోపలి కెట్లా వచ్చావురా? ఎక్కడ? చెప్పు, చెప్పరా. తొందరగా, మా అమ్మ లేస్తుందిరా. (గౌతమి రాధా! అంటూ రెండు మాట్లు కలవరిస్తుంది. చప్పున వెళ్లి మంచంలో పడుకుంటుంది రాధ. మళ్లీ లేచి) అయ్యయ్యో, కృష్ణుడు వచ్చినట్లే వచ్చిపోయ్యాడే! (అంటూ ఏడుస్తుంది.)

మ:-రాధా! రాధా! ఇదుగో. ఇక్కడ నావైపు చూడు.

రా:-నీవా మధూ, కృష్ణుడేడీ?

మ:-(చేతినందిస్తూ) మాట్లాడకుండా నాతోరా. నా చెయ్యి పట్టుకో! (రాధ చెయ్యి పట్టుకొని వెళ్లిపోతాడు.)

## V

[యమునాతీరం గొల్లపిల్లలు కేకలు పెడుతూ, యిసుకతిన్నెల

ంద ఆడుకుంటూంటారు.]

:-వీళ్లింకా రాలేదేంరా. నాకు ఆకలెక్కువౌతూందిరా.

-అవునురా. నాకెట్లా వుంది తెలుసునా? ఆ గిన్నె గిన్నెలే మింగెయ్యాలనుంది.

:-ఎంత ఆత్రంరా వీడికి. ఇంకెవ్వడికీ అక్కర్లేదనుకున్నావా?

దా :-ఒరేయ్, ఏమైతే అయిందిగాని, కాస్త పులుసన్నం, కాస్త పెరుగన్నం నోట్లో వేసుకుంటాముురా.

వా :-ఇంకేముంది. కృష్ణుడేం చెప్పాడో తెలుసునా? పాము! అప్పుడు చూచామే అది.

దా :-ఓరిబాబో, చెప్పవద్దురా. అదిరి చస్తున్నాను. అదెక్క



డిపాము రా బాబు. మనకృష్ణు డొక్కడే దాన్ని చంప గలడు.

వా :-ఇంక జాగ్రత్త. వాళ్లు వచ్చేవరకు వుండు.

దా :-ఈ వాసనలు చూస్తూ ఎంతసేపు వుండమంటావురా! చచ్చిపోతున్నా.

వా :-అట్లా కాదురా. కాసేపు చచ్చిపో. వాసనలు రానే రావు. [ఇంతలోకే కృష్ణుడు రాధవస్తారు. (అందరునవ్వు)

దా :-సరే. ఎట్లా మరి చచ్చి పోవడం?

వా :-పడుకో ముందు. కళ్లు మూసుకో. ఆఁ అది. కదల వద్దు. (అలాగే చేస్తాడు) (రహస్యంగా పక్కకు పిల్చు కోపోయి చెప్తాడు) ఒరేయ్. నీవుపోయి కాసిని నీళ్లు తీసు కొచ్చి వాడి ముక్కులో పొయ్యరా.

(ఒక కుర్రవాడట్లాగే చేస్తాడు)

దా :-ఓరి బాబోయ్! వెధవ ల్లారా! అంతా మోసం. దొంగ వెధవలు.

వా :-నీమొహం. నీవు బాగా చచ్చిపోలేదు. పైగా మమ్మ



ల్ని ఏమేమో అంటావట్రా. ఈసారి బాగా చచ్చిపో.

దా :-ఏం అక్కర్లేదు. కృష్ణుడు రానీ చెప్తాను. (దూరాన్నుంచీ పిల్లనగ్రోవి వూదిన శబ్దం వినిపిస్తుంది. అందరు అటే చూస్తూంటారు.)

**అందరు** :-అదుగో అదుగో రాధ కూడా వస్తూందిరా. బలే, బలే. (అంటూ కాసేపు ఎగురుతారు.)

(కృష్ణుడు రాధా మాధవుడు ప్రవేశం)

కృ :-ఏంరా ఎవడైనా అన్నాడా?

వా :-లేదు కృష్ణా. వీడు ఆవాసనలు చూడలేక కాసేపు చచ్చిపోతానన్నాడు. (అందరు నవ్వు.)

రా :-మీ మొహం కాసేపు చచ్చిపోవడమేమిటి (రాధ కిల కిల నవ్వుతుంది.)

కృ :-మధూ, ముందు ఏంచేస్తాం?

దా :-తింటాం.

మ :-బలే తిండిపోతులు దొరికారురా కృష్ణా. ఏంచేస్తాం రాధా.

దా :-తినాల్సిందే. నేనింక వుండలేను దేముడా అంటూంటే.

రా :-సరే కానివ్వండి.

కృ :-రాధా నీవు వడ్డించవే అందరికీ.

రా :-సరే అందరు రండి నీళ్ల దగ్గరికి వెళ్లి కూర్చుంటాం. (అందరు వెళ్తారు. కాసేపు నాకు పులుసన్నం పెరుగన్నం రాధా నాకు వెన్న, నాకు



పండ్లు. నాకు లడ్డు పెట్టవే అంటూ కేకలు వినిపిస్తాయి)

VI

(యమునాతీరం అరటిపండ్లు తింటూ, దామోదరుడు, వాడి వెంట ఒక్కొక్కడే మూతులు తుడుచుకుంటూ ప్రవేశం.)

దా:—పాట

బలే విందు చేశారయ్యా
విందంటే విందుకాదు
లోకంలో విందులంతా
బలాదూరు దీనిముందు
బలాదూరుగా ॥బ॥ [నయ్యా
చక్కెర పొంగలి తిన్నా
బలేజోరు గున్నదయ్యా
మిఠాయిలడ్డూ మింగానయ్యా
ఇంకాతినాలనున్నాదయ్యా॥బ॥

అబ్బ! అబ్బ! ఏమి విందురా దేముడా! ఏమివిందురా! రోజూ యిలాంటి విందులు దొరికేలాగు దేముడు నాకు వరమిస్తే ఎంత బాగా వుంటుంది.

వి :-ఒరేయ్, తిండిబోతూ! అక్కడచూడు. కృష్ణుడు. రాధ, ఎట్లా నదిలో పడవ మీద యమునలో వెళ్తు న్నారో. వాళ్లకేమీభయం లేదురా. ఆ రాధనుచూడు!

దా :-ఒరేయ్. విక్రమా. ఆరాధ ఆడపిల్లేగాని, దానికేం భయంరా బాబూ. సింహం లాంటిది.

వి :- ఒరేయ్. దామోదరా. మనంకూడా వాళ్లతో వెళ్దాం రారా.

దా :-అబ్బ. వద్దులేరా. ఆనీళ్లలో అడుగుపెడితే నాఒళ్లు జల్ద రిస్తుంది. ఆ పాముపట్టి కరచి నట్లు మొసళ్లన్నివచ్చి మిం గేసినట్లుగా వుంటుంది. అబ్బ!

వి :-కృష్ణుడుంటే మనకేం భయంరా?

దా :-నేను కదల్లేనురా. భోజనం ఎక్కువైంది. ఊరికే తేపులు పొట్టలో నీళ్లు గొళగొళ మంటూ కదలడం, పొట్ట బరువు, నొప్పి, తూగు అన్ని వున్నాయిరానాకు. కాసేపు యిక్కడే కూర్చో. వాళ్లు యింకాసేపటికి రారూ, రేపు మనిద్దరం వెళ్దాంలే.

(కృష్ణుడు పడవమీద మురళి వాయించిన శబ్దం సన్నగా విని పిస్తుంది.)

వి :-అదుగో కృష్ణుడు మురళి వాయిస్తూంటే పడవ మీద రాధ ఎలా నాట్యంచేస్తూందో చూడు.

దా :-దానికేం పనిలేదు లేరా. మాట్లాడకుండా పడుకో వోయ్.

(దూరాన్నుంచీ గౌతమి పిలుపు సన్నంగా వినిపిస్తుంది. "రాధా! రాధా! ఓరాధా!")

వి :-ఒరేయ్. యింకేముందిరా బాబూ.

దా :-ఏమిట్రా వెర్రి వెధవా.

వి :-ఆ కేకవిను. (మళ్లీ గౌతమి కేక వినిపిస్తుంది) ఎవరంటావ్!

దా :-గౌతమికదూ. రాధను పిలుస్తూంది.

వి :-అవును. వస్తే రాధను చంపేస్తుంది పాపం. దామోదరా! గౌతమి యింకా చాలా దూరానుందిగాని మనంవెళ్లి కృష్ణుణ్ణి, వాళ్లనితిరిగి రమ్మని పిలుస్తాం.

దా:-కానీ, (యిద్దరు కలసి) కృష్ణా! కృష్ణా! ఒరేయ్ కృష్ణా, తొందరగా రారా. రాధా! ఓరాధా మీ అమ్మ వస్తూంది. రండి! రండి! (అంటూ వెళ్తారు.)

## VII

### యమున ఒడ్డు.

రా :-(భయంతో వణుకుతూ) కృష్ణా, మా అమ్మ నన్ను చంపేస్తుందిరా. ఏంచెయ్యాలి. (కృష్ణుడి చేతులు పట్టుకొని ఏడుస్తూంటుంది.)



కృ :-రాధా! నీకేం భయం లేదులే. నేనున్నాగా...నీవు వెళ్లి అదుగో ఆ పొదచాటున దాక్కొనుండు. (రాధ వెళ్తుంది.)

గా :-(ప్రవేశం) ఒరేయ్.కృష్ణా. మా రాధ ఎక్కడుందో చెప్పముందు. దొంగల్లారా! దాన్నికూడా తీసుకొచ్చారా. మీతోపాటు అదీ ఒక్తి అల్లరిదై పోతూంది. చెప్పండి ఎక్కడుందో. లేకపోతే ఒక్కొక్కణ్ణి. విరగదన్ని వాతలు తీస్తాను ఒళ్లంతా.

కృ :-ఏమిటమ్మా నీగోల! మీ రాధ ఎక్కడుందో నాకేం తెలుసు. బలేదానివే! మేం తీసుకొచ్చామా నీ రాధను? బాగుంది. పో. పో. మీరాధ మీయింట్లోనే వుంది. ఏమో బలే దబాయిస్తావే.

గా :-ఔరా! ఎన్ని మాటలు నేర్చావురా కృష్ణా. మా రాధ మాయింట్లో వుంటే నేనిక్కడి కెందుకొస్తాను. నాకేమైనా పిచ్చనుకున్నావా? మీదొంగ ఎత్తులు నాకు తెలుసులే చెప్పండి. చెప్పకపోతే మీవాళ్లతో చెప్పి ఒక్కొక్కణ్ణి ఏం చేస్తానో చూద్దురుగాని ... ఏమిరా.



దామోదరా. మా రాధ ఎక్క
డుంది. చెప్పు.

దా :-ఆఁ ఉంది.

గా :-ఎక్కడ?

దా :-ఆఁ హాఁ లేదు.

గా :-(కర్రపుల్ల తీసుకొని) చెప్పు
వీపు బద్దలౌతుంది.

దే :-అత్తయ్యో (అంటూ పెద్ద
పెట్టున ఏడుస్తాడు.)

గా:-ఏమిట్రా నాయనా. ఏమైం
దేమిటి? నారాధ ఏమైందిరా
బాబూ, ఈ మాయలమారి
కృష్ణుడేంచేశాడు రాధని!
అయ్యో నాబంగారు తల్లీ,
నా చిన్ని రాధా. ఏమై
పొయ్యావే. (కాసేపు ఏడ్చి)
కృష్ణా ఏమైందిరా నాయనా
నా రాధ. చెప్పవూ! (గడ్డం
పట్టుకొని) చెప్పరా తండ్రీ.

కృ :-మేమందరం యిక్కడే
కూర్చొనున్నాం. మంచినీళ్లు
తాగడానికి వెళ్లింది. నీళ్లలోకి
అడుగు పెట్టగానే పెద్దమొసలి
దాన్ని నీళ్లలోకిలాక్కెళ్లింది.

గా :-అయ్యోరాధా! (అంటూ
కాసేపు కూలబడి ఏడుస్తుంది)
కృష్ణా! మా నాయనగదూ
రక్షించు. ఎంతమందినో
రక్షించావుగదూ. నారాధను
రక్షించరా. నీకాళ్లు పట్టు
కుంటా. నీకు వెయ్యిదండాలు
పెడ్తాను. నీవేం చెయ్యమంటే
అది చేస్తాను.

కృ :-నిజంగా చేస్తావా?

గా :-ఆఁ! దేముడి సాక్షిగా!
..ఏఒట్టు పెట్టుకున్నా సరే.

కృ :-అయితే రాధ మాతో ఆడు
కోటానికి వచ్చిందని దాన్ని
బాగా తంతావా?

గా :-తన్నను. తన్ననే తన్నను.

కృ :-ఇంటికి తీసుకోపోయి తం
తావా?

గా :-లేదురా. దాన్ని తాకనే
తాకను. ఒట్టేసి చెప్తా.

కృ:-ఓవేళ తంతే.

గా :-నీవు ఏశిక్ష వేసినా సరే.

కృ :-మీ యింటికి యమునలో
వుండే కాళీయుణ్ణి పంపిస్తా.

గా :-ఓయమ్మ బాబో, వద్దురా
కృష్ణా. వద్దు. చంపవేసు
కుంటా. రాధనేంచెయ్యను.
కాళీయుడా! అబ్బబ్బబ్బ!
ఒళ్లంతా జల్దరిస్తాందిరా.

వద్దు. నీకు నమస్కారం చేస్తా.

(అందరు నవ్వుతారు)

కృ :-అయితే కళ్లు మూసుకొని కాసేపు దేముణ్ణి తల్చుకో. (అట్లా చేస్తుంది) (కృష్ణుడు మురళి వాయించి) రాధా! లేచిరావే. పాపం మీ అమ్మ ఏడుస్తూంది నీకోసం. ఆ మొసలిని కాలితో తన్ను చస్తుంది. రావేరా. ఆలస్యం దేనికి!

రా :-(ప్రవేశం)

గా :-రాధా! నాబంగారు తల్లీ (కౌగలించుకొని ముద్దుపెట్టుకుంటుంది) మన కృష్ణుడికి దణ్ణం పెట్టు. పెట్టు తల్లీ. నన్ను మళ్లీ నాకిచ్చాడమ్మా! వాడు దేముడేనమ్మా. (ఇద్దరు నమస్కారం చేస్తారు. అందరు కలిసి కృష్ణుడి చుట్టూ తిరుగుతారు కాసేపు.)

దా :-కృష్ణా నిద్దర వస్తూందిరా. యింక యింటికి పోదాం.

మ :-అవునురా కృష్ణా. చాలా పొద్దుపోయింది. ఇంక కొద్ది సేపట్లో చంద్రుడు మాయమైపోతాడు. అంతా చీకటౌతుంది.

కృ :-సరే. పోదాం పదండి.

(పాట)

కృ :-ఆడుచు పాడుచు పోదాం
మన యిండ్లకేగి పోదాం ॥ఆ॥
మధు :-మనరాక కెదురుచూచే
తల్లీ దండ్రులకొరకు ॥ఆ॥
రా :-మనకెంతో ప్రేమగను
ప్రీతిగను
పాలు పెరుగులిచ్చే
భాగ్యమిచ్చే వానికొరకు
కృ :-ఆవులకొరకే పోదాం
మన యిండ్లకేగి పోదాం ॥ఆ॥
మ :-చందమామగారి
రా :-వెన్నెల తీసుకోని
కృ :-వేణూ లూదుచూనే
రా :-గోకులమునకే పోదాం
అందరు :-మనయిండ్లకేగి పోదాం ॥ఆ॥

(అందరు వెళ్తారు)

(తెర)



# తప్పుకాని తప్పు

రచన: కురసాల నాగేశ్వరరావు
(రామచంద్రపురం)

అనగనగా ఒకరాజు. ఆ రాజుకి ఇద్దరు కొడుకులు. ఆ ఇద్దరు కొడుకులికీ ఒక నిముషమేనా పడీదు కాదు. ఎప్పుడూ దెబ్బలాడుకొనేవారు. ఇద్దరికీ పెళ్లీడు వచ్చింది. "నాకుముందు పెళ్లి కావాలి" అంటే "నాకుముందు పెళ్లికావాలి" అని దెబ్బలాడుకుంటున్నారు.

ఇదిచూచి, తండ్రి వాళ్లిద్దర్నీ పిలిచి ఇలాగన్నాడు.

"ఎవ్వరైతే నెల్లూరు వెళ్లి అక్కడ తప్పులుచేసి, తప్పులేదు అనిపించుకొని వస్తారో వారికి ముందు పెళ్లిచేస్తాను" అన్నాడు.

సరే-ఇద్దరు అన్నదమ్ములూ బయలుదేరారు. పెద్దవాడు గుఱ్ఱంమీద ముందుగా దౌడు తీశాడు. చిన్నవాడు కాలినడకనే బయలుదేరాడు.

త్రోవలో ఒక [illegible] అమ్మే ముసలమ్మ కనబడింది.

"ముసలమ్మా! నెల్లూరు ఇంకెంత దూరముంది?" అని అడిగాడు.

ముసలమ్మ: "గుద్దుకుంటూ తన్నుకుంటూ వెళ్తే మూడు మైళ్లు, ఆడుతూ పాడుతూ వెళ్తే ఆరుమైళ్లు నాన్నా!" అని ఆ ముసలిది జవాబు చెప్పింది. చెప్పి వూరుకోక ఇంకా అందీ:

"అయ్యో నాయనా! నీకు ఒక గుఱ్ఱమైనాలేదు. గుఱ్ఱంమీద ఎక్కి గుద్దుతూ తన్నుతూ వెళ్తే వేగం వెళ్లిపోదువే!" అంది.

ఆమాటలు విన్న మన చిన్నవాడు వెంటనే.-

"అవ్వా! నువ్వే నాగుఱ్ఱానివి! ఊఁ! నడు! చల్! చల్!" అంటూ అవ్వని గుద్దుతూ తన్నుతూ పరిగెత్తించాడు.

పాపం, ఆ అవ్వ ఏడుస్తూ, నెల్లూరువరకూ వచ్చి "పద.

రాజుగారితో చెప్పి నీపని పట్టి స్తాను" అంది.

ఇద్దరూ అలాగ వెళ్తూ వుండగా తోవలో ఒక కొబ్బరి కాయల దుకాణం కనిపించింది. మన చిన్నవాడికి బలే దాహం వేసింది. అంగడివాడిని:

"ఓ అబ్బీ! కొబ్బరికాయలు ఎలా అమ్ముతున్నావు?" అనగానే, దుకాణంవాడు:

"బేడ బేడ బాబూ!" అన్నాడు.

బేడిచ్చి కొబ్బరికాయకొన్నాడేగాని, "అది ఎలా కొట్టి తినాలో చెప్పవూ" అని అడిగాడు.

"కన్ను పొడిచి కాయ కొట్టుకొ తినవయ్యా పిచ్చివాడా!" అని దుకాణంవాడన్నాడు.

వెంటనే మనవాడు వూరుకున్నాడా! తన వేలితో ఆ దుకాణం వాడి కన్ను పొడిచాడు బాబోయ్! బాబో

య్! కన్నంటే నా కన్నుకాదు. కొబ్బరికాయ కన్ను" - అని ఏడుస్తూ-"పద. రాజుగారి దగ్గరికి. నీమీద ఫిర్యాదు చేస్తాను!" అని అన్నాడు.

ముసిలిది, కొబ్బరికాయలవాడు, మన చిన్నవాడు బయలుదేరారు. తోవలో ఒక మిఠాయి దుకాణం కనిపించింది.

"ఏయ్! ఈ మిఠాయి ఎలాగున ఇస్తావ్. మంచి మిఠాయేనా?" అని మన చిన్నవాడు అడిగాడు.

"తిని మాట్లాడండీ!" అన్నాడు మిఠాయివాడు.

వెంటనే మన రాకుమారుడు ఆ మిఠాయి అంతా తినేశాడు.



డబ్బులు ఇమ్మని మిఠాయివాడు అడిగితే లేవన్నాడు.

సరే- మిఠాయివాడు కూడా ఆ వూరి రాజుదగ్గరకు ఫిర్యాదుకి బయలు దేరాడు.

త్రోవలో ఇదంతా చూస్తున్న నెల్లూరు నెరజాణ తన ఇంటి అరుగుమీద నిలబడి-

"బలే కొంటెవాడిలాగున్నాడే ఆ అబ్బాయి! చూస్తారేమిటి ఇంటి వాసముతీసి వీపుపై పెట్టక!" అంది.

ఆమాట వినగానే రాకుమారుడు ఆ ఇంటివాసం వూడపెరికి ఆ నెరజాణ వీపుమీద నాలుగు వేసుకున్నాడు.



"బాబోయ్! బాబోయ్! నీపని చెప్తానుండు! పద! ఈ వూరు రాజుదగ్గరికి పద"-అంటూ తనూ బయలు దేరింది.

రాజుగారిదగ్గర ముసలిదీ, కొబ్బరికాయలవాడూ, మిఠాయివాడూ, నెరజాణ-యీ నలుగురూ ఫిర్యాదుచేశారు. రాజు అంతా విన్నాడు.

1 నువ్వు గుద్దుకుంటూ తన్నుకుంటూ వెళ్లమన్నావుగనుక ఈ కుర్రాడు అలాగే చేశాడు.

2 కన్ను పొడువమన్నావు గనుక కన్ను పొడిచాడు.

3 తిని మాట్లాడమన్నావు గనుక తిన్నాడు.

4 ఇంటివాసం వీపున వెయ్యమన్నావు గనుక వేశాడు.

అంచేత ఈ రాకుమారుడు తప్పుచేయలేదు. అని రాజు తీర్పు చెప్పాడు.

అప్పుడు మన రాకుమారుడు ఆరాజు దగ్గర ఒక చీటీ తీసుకున్నాడు. అందులో ఇలా రాసి వుంది.

" ఈ రాకుమారుడు తప్పులు చేసి తప్పు కా దనిపించుకున్నాడు. తెలివైనవాడే "-అని.

ఆచీటీని తీసుకొని రాకుమారుడు వెంటనే తండ్రిదగ్గరికి వెళ్లాడు. తండ్రి సంతోషించి ఒక చక్కని రాకుమారిని ఇచ్చి పెండ్లి చేశాడు.

పెద్దకొడుకు నాటికీ నేటికీ ఇంకా తిరుగుతూ తప్పులుచేస్తూ చెప్పు దెబ్బలు తింటున్నాడట! ఇదీకథ!


చదవండి

1. ఢిల్లీ చెలో!
( బోసు వీరుల అమరగాథ )
రూ 1-8-0

2. పాతాళ లోకములో ?
(హిందీ కథల అనువాదములు)
రూ 0-12-0

3. మేలి ముసుగు
(కథల సంపుటి) రూ 0-8-0

ఈ పుస్తకములు హిగిన్ బాదమ్సు బుక్ స్టాల్సులో దొరకును ; లేదా
శ్రీ దుర్గాబుక్ డిపో.,
ఒంగోలు, అని రాయండి.





విడుదల!

రాగిణీ వారి

# తిరుగుబాటు

శాంతకుమారి ... కృష్ణవేణి..

నారాయణరావు... లలిత...పద్మిని..

యమ్.కృష్ణమూర్తి...బి.ఆర్ పంతులు.

బి.యన్.ఆర్ ..కనకం. రామమూర్తి

బేబి మల్లిక సుమిత్ర

నటించినవి...



స్టూడియో
శోభనాచల

డైరెక్షన్
పి. పుల్లయ్య B.A.

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర దత్తమండలాలకు : రియాల్టాకీ డిస్ట్రిబ్యూటర్సు.

మైసూర్, నైజాము : కర్ణాటక ఫిలిమ్సు లిమిటెడ్, బెంగుళూరు


ఇతర వివరాలకు: రాగిణీ ఫిలింసు, మద్రాసు 4.

# కావాలి మాబామ్మ!

రచన : నందివాడ రంగనాయకి

బాలా! తాతలన్నా, బామ్మలన్నా ఇష్టమే కదూ? నాకు చాలా ఇష్టం. మరేం నాకు తాతయ్య లెవరూ లేరు. రేడియో తాతయ్య తప్ప. ఒక్క బామ్మే యుంది. బామ్మంటే తెలుసా నాయనమ్మ. మా బామ్మ ఎటువంటి దనుకున్నావు? పాపం చాలా అమాయకంగా యుండేది. ఏమిటో ప్రపంచ జ్ఞానం అంత యుండేది కాదు. నేనున్నానే నేనువట్టి అల్లరిపిల్లను! పాపం ఆమెతో ఎప్పుడూ పోట్లాడుతూ యుండేదాన్ని. నా అంత అల్లరి పిల్లలులేరు. చిన్నప్పటి నుంచీ ఒకటే అల్లరి. ఒకచోట కూర్చో పెడితే కుదురుగా కూర్చునే దాన్నిగాదు. ఎప్పుడన్నా మా అమ్మ మధుర గోడమీద కుదురుగా కూర్చొని కాకికూస్తుంది అనే పద్యం చెపితే ఆకాకి కుదురుగా యుంటేనేం నాకు కుదురులేదు అనేదాన్ని. ప్రతిదానికీ మారాం చేసేదాన్ని. ఎక్కడేది ఎదురుగుండా కనబడితే అది తన్నేసేదాన్ని.

ఒకసారి ఏమయిందనుకొన్నావు? మా అమ్మ కూరతరిగి పళ్లెం తెచ్చుకొందామని వంటింట్లోకి వెళ్లింది. పాపం ఆవిడ నేను



అక్కడ లేనుగదాయని కత్తిపీట వాల్చకుండా వెళ్లింది. గాని ఆ నిముషంలోనే ఎక్కడ నుంచి వచ్చానో గబగబా వచ్చి ఆకత్తి పీటమీాదపడ్డాను! అసలావిడ వేయి కళ్లతో కనిపెట్టేది, పాపం ఏమి చేస్తుంది? చెయ్యి బాగా తెగి పోయింది. వెంటనే మందు వేశారు. నయమయిం దనుకొండి కుంటిచెయ్యి కాకుండా.

మొన్న ఈమధ్య ఏమయిం దంటే మా ఇంట్లో ఒక రబ్బరు బొమ్మ యుంది. దాన్ని కాలిస్తే ఏమవుతుందో చూడాలని ఆశ పుట్టింది. పిచ్చిగాని కాలిస్తే కాలి పోతుందని బుద్ధియుంటేగా? తాబట్టిన కుందేటికి మూడేకాళ్లు. అదో ఎక్స్పరిమెంటు అనుకొనే దాన్ని. పెద్ద సైంటిస్టు అనుకొనే దాన్ని. సరే అగ్గిపుల్ల వెలిగించాను. ముందు ఆ బొమ్మ ముక్కు అంటించాను. అది మండి పోతోంది. మళ్లీ ఆర్పి వేశాను. పెద్ద రంధ్రం పడింది. ఆ అందమైన బొమ్మ అందవికారమయింది. ఇంక భయం వేసింది. మానాన్న తిడతారని, ఎక్కడ నుంచి తెచ్చానో అక్కడే పెట్టి వచ్చాను.

మరునాడు మా చెల్లెలు ఆబొమ్మ ఆడుకోనేందుకు ఇమ్మంది. వాళ్లు ఇద్దామని చూస్తే ఆ బొమ్మ భయంకర రూపం చూచారు. ఎందుకట్లా అయిందీ అర్థంగాలేదు. నేను మట్టుకు మాట్లాడలేదు. ఏ ఎలుకరో కొట్టివేసింది అనుకొన్నారు. ఇట్లాగే ప్రతివస్తువా పాడుచేసే దాన్ని. ఇట్లా చేస్తుంటే మా బామ్మ పోట్లాడేది. అసలు ఆవిడకు నేనంటే ప్రేమే. అందులో ఆవిడపేరే నాకు పెట్టింది. అం





దుచే మరీ ఎక్కువగా చూచేది. గాని అల్లరి చేస్తుంటే విసుగొచ్చేది.

ఇంకోరోజు ఏమయిందంటే నేనూ మా స్నేహితురాలు శ్యామలాకలిసి బొమ్మరిల్లు కట్టుకొని, బొమ్మలపెండ్లి చేసుకొంటున్నాము. బొమ్మలకు మంచిబట్టలు దొరకలేదు. అప్పుడేం చేశానంటే మా అమ్మ పట్టుచీర కాస్త చింపి తెచ్చాను. అదికట్టి మహా వైభవంతో పెండ్లి చేస్తున్నాము. ఇంతలోకే శ్యామల గబగబా వెళ్లిపోయింది. ఏమిటో యని వెనుదిరిగిచూచాను. మా బామ్మ అతికోపంతో వస్తోంది. నీకేం మాయరోగం పుట్టిందే బంగారంలాంటి చీర కాస్త చింపివేశావు అని వీపుమీద ఒక్కటి పెట్టింది. ఆనాటినుంచీ మా స్నేహితులు ఒక్కరూ వచ్చేవారు కారు. మా బామ్మంటే చాలు హడలే! నాకు కొంచెం బుద్ధి తెలిసే రోజులు వచ్చాయి.

ఇంతలోకే మా బామ్మ మంచం పట్టింది. ఆ జబ్బులోకూడ ఆమెకు నేనంటే ఎంతో అభిమానం! అప్పుడు నన్ను ఒక్కమాట అనేదిగాదు. కాని ఆవిడ మమ్మల్నందరినీ విడిచి ఈలోకం నుంచి వెళ్లిపోయింది. ఆరోజు ఏకాదశి. ఎంతో మంచిరోజు. ఎంత పుణ్యాత్మురాలో అనిపించింది. ఇప్పుడు మాయిల్లు చాలా చిన్నబోయింది. స్వతహా ఆవిడ మంచిదే. అల్లరిచేస్తే ఎవరికి విసుగుండదు? ఆవిడను నాకిప్పుడు చూడాలనిపిస్తోంది ఎట్లా? మా బామ్మ పోతే మా ఇల్లు కళగా లేదు. ఇంక అటువంటి బామ్మను చూస్తానా? బాలా! మీకు ఎవరికైనా ఎక్కువమంది బామ్మలుంటే ఒకరిని నాకిస్తావుగదూ?

## అపూర్వ సోదరులు!

జెమినీవారు తీసిన అపూర్వ సోదరులు (తెలుగు) ఫిలిం చూచాను.

అరవంలో తీసిన ఫిలింకన్నా తెలుగు దానిలో కొంత బాగుంది.

భానుమతి చాలా బాగా నటించింది. ముఖ్యంగా దాసీవేషం వేసుకొని, జమీందారుని ఇంట్లోంచి తప్పించుకోడం చాలా బాగుంది. కవల సోదరులుగా నటించిన యం. కె. రాధ బాగా నటించారు. వేషాలు అందరికీ అమిరాయి. నాగేంద్రరావు ఠీవిగా నటించాడు. చిత్రం మొదటినుండి కొసవరకూ రక్తిగా వుంది. సంభాషణలు తెనుగులోకి "అతికినా" బాగా సాఫీగానే నడిచాయి. ఇది అందరూ చూడవలసిన చిత్రం.

---


### "నవీన భారతి"

స్వాతంత్ర్య భారతి గండాలు గడచి నూతన రాజ్యాంగమును నెలకొల్పిన

బుర్రకథ వెల 0-1-0

భారీ ఆర్డర్లకు 25% కమీషన్ ఇవ్వబడును. వలయువారు:

**ప్రయాగ నరసింహశాస్త్రి**

4, మునియా[illegible], మదరాసు-2.


---


## పిల్లలబాధలు ◆ ◆ ◆ ◆ ◆ పెద్దలతలనొప్పులు

గజ్జి, కురుపులు, దురదలు, దెబ్బలు, గోకుడుపుండ్లు, చీముపుండ్లు, కాలినపుండ్లు మొదలగు చర్మవ్యాధులను పోగొట్టి విషక్రిములను చంపి బాధలను తొలగించు నిశ్చయమైన మందు.


# శ్రీవత్సావారి స్కిన్ డెక్స్

వివరములకు :

## శ్రీవత్స కెమికల్సు & డ్రగ్సు లిమిటెడ్

(మందులను తయారుచేయు సంస్థ)

**72, గోవిందప్పనాయక వీధి. మదరాసు 1.**




బాలా! ఈ కొంగ బొమ్మ సులువుగా వేయడం నేర్చుకో
కొంగ ఆంధ్రరాష్ట్రంకోసం జపం చేస్తోంది మంత్రి పదవికోసం

రచన: పి. నాగేశ్వరరావు (పాంచాలవరం)

# జిరాఫీ దొరగారు



బాలా! నీకు ఈ జిరాఫీదొర గమ్మత్తు తెలుసా? మొదట ఒక ఖాళీ సిగరెట్టు పెట్టెను తెచ్చుకో. దానిపై తెల్లకాగితం అంటించి ఈ పక్కనవున్న బొమ్మను రాయి.



లోపల కేసులో దొరగారి తలను రాయి. మొదట, లోని కేసును పూర్తిగా మూసి, తల లేని దొరగారిని చూపించు. తరువాత, నీ స్నేహితుడ్ని కళ్లు మూసుకోమని చెప్పు. మెల్లగా తలమాత్రం కనబడేట్లు లోన కేసును కొంచెం పైకిలాగి చూపించు. తరువాత, మళ్లీ కళ్లు మూసుకోమను. ఇప్పుడు లోని కేసు ఇంకా బాగా పైకిలాగి, ఈ పక్క బొమ్మలో లాగ, పెద్ద జిరాఫీమెడ దొరగారిని చూపించు.



నీ స్నేహితులు బలే నవ్వుతారు. బొమ్మ రాసినప్పుడు బలే తమాషాగా నవ్వువచ్చే బొమ్మలు రాయాలి. నీఇష్టము వచ్చిన బొమ్మ రాయవచ్చును. ఏ హాస్యగాడి బొమ్మో, ఏ ఏనుగ బొమ్మో, పులి బొమ్మో, సింహం బొమ్మో రాయవచ్చును. పొట్టి మెడగలవి రాసి, వాటికి పొడుగుమెడ చూపిస్తే నవ్వు వస్తుంది.

కూర్పు: ఎ. వి. జనార్ధనరావు (మహబూబాబాదు)

# ఈగ నేస్తం కథ

రచన: నరారెల్ల సత్యప్రసన్నరావు (కాకినాడ)

అనగనగా ఒకవూళ్లో ఒక కోటీశ్వరుడు వున్నాడు. అతనికి ఒక కొడుకు వున్నాడు, ఆ కొడుకుని బడిలో వేశారు. గొప్పవాళ్ల కుర్రాడు గనుక బడిలో ఏమీ చదవక అల్లరి చేసేవాడు. మేష్టార్లు ఆ అబ్బాయికి ఏమీ అనేవారు కాదు. ఆ అబ్బాయికి అన్నిట్లోనూ చక్కగా, గుండ్రంగా సున్నా మార్కులు వస్తూ వుండేవి.

ఇంట్లో ఆ కుర్రవాడు చాలా అల్లరి చేసేవాడు. ఎంత అల్లరి చేసినా ఎవ్వరూ ఏమీ అనకూడదు!

ఆ కుర్రాడు అల్లరివాడేగాని పాపం జాలిగుండె.

ఒకనాడు ఏమి జరిగిందో తెలుసా? ఆ అబ్బాయి నీళ్లుపోసుకుంటున్నాడు. ఒక ఈగ ఎగురుకుంటూ ఆ నీట్లో పడింది. పాపం ఆ వేడి నీళ్లలో పడగానే ఉక్కిరిబిక్కిరిగా కొట్టుకుంటోంది.

ఇది మన అబ్బాయి చూచాడు. అయ్యో! చచ్చిపోతోంది కదా అని జాలివేసి చప్పున ఆ ఈగని నీటిలో నుంచి తీసి రక్షించాడు.

ఈగ, తన రెక్కల్ని దులుపుకుంది. ఎగిరింది. ఎగురుతున్నప్పుడు ఆ అబ్బాయి ముఖం చుట్టూ ఒకసారి తిరిగి వెళ్లిపోయింది.

కొన్ని నెలలయాక ఏప్రిల్ నెలలో పెద్ద పరీక్షలొచ్చాయి. పరీక్షల్లో ఎలాగో అలాగ కష్టపడి తెనుగు, ఇంగ్లీషు, లెక్కలు, సిటిజన్ షిప్పు, సైన్సు అన్నీ రాశాడు.

కాని, జాగ్రఫీ పరీక్షనాడు మన అబ్బాయి పప్పు ఉడికింది కాదు.


"హిందూ దేశ పటమునుగీచి, అందులో తెనుగు ప్రాంతములను తెలుపునది" అని ప్రశ్న.

అసలు మన అబ్బాయికి హిందూ దేశపటము గీయడం చేత నవుతేగా! "దేముడా! ఎలాగ?" అంటూ దిక్కులు చూస్తున్నాడు మన అబ్బాయి.

ఇంతలో ఎక్కడినుంచో ఒక ఈగ జుంయ్ మంటూ వచ్చింది. సిరాబుడ్డిమీద వాలింది. మెల్లగా సిరాబుడ్డిలో దూరింది. ఒక్కసారి సిరాలో తన కాళ్లను ముంచింది. పైకి ఎగిరి వచ్చింది. మ్యాపులు రాసే డ్రాయింగు కాగితంమీద వాలింది. చకచకా నడిచింది. ఇండియా మ్యాపు గీసేసింది!

ఆహా! ఆ ఈగకు ఎంత విశ్వాసం! ఇదివరలో తన ప్రాణాలు రక్షించాడు గనుక, ఈ విధంగా ఆ అబ్బాయికి సహాయం చేసింది.

అబ్బాయి పరీక్ష ప్యాసయేడని వేరే చెప్పాలా?






## వెలగవేరు బాపూజీ బాల సంఘం :

ఈ సంఘం శ్రీ కే. బీ. శేషగిరి రావు, ఇ. వీరభద్రరావు, బు. సోమ రాజులుగార్లచే నడుప బడుతుంది. జనవరి 26 నుండి "బాపూజీ" అనే వ్రాత పత్రిక ప్రారంభిస్తారు.

## కొత్తపల్లి ఆంధ్ర విద్యార్థి బాల సంఘం :

జనవరి 10 తేదీని శ్రీ ఆర్. రామ కృష్ణారావుగారి అధ్యక్షతను స్థాపించ బడింది. శ్రీ ఆర్. శాంతారావు మొద లగు ఉపాధ్యాయులు దీనికి తోడ్పడు తున్నారు.

## టీ. నగర్ ప్రభాత్ విద్యార్థి సమితి :

జనవరి 6 తేదీని స్థాపించారు. అధ్య క్షులు శ్రీ క. సాంబమూర్తి. కార్య దర్శి శ్రీ జి. కుప్పారావు. విద్యార్థులకు పఠనామందిరము పెట్టబడింది.

## కవిటము బాపూజీ బాల సంఘము :

జనవరి 4 తేదీని శ్రీ ఆకెళ్ల సూర్య నారాయణ దీక్షితులు, గాదె లక్ష్మణ రావు, కూనల రామారావుగారు ఈ సంఘమును స్థాపించారు. ఆరంభంలో వున్న ఉత్సాహం చల్లారిపోకుండా ఈ సంఘం నడిస్తే సంతోషిస్తాం.

## విజయవాడ యంగ్ బ్లూస్ క్లబ్బు :

20 మంది సభ్యులతో అతి వుత్సాహంగా నడుస్తోంది. కార్యదర్శులు: శ్రీ జి. అప్పారావు, ఎస్. భాస్కరరావు గార్లు. ముఖ్యంగా ఆట పోటీలలో ఈ సంఘం పనిచేస్తోంది. బంతి ఆట పోటీలలో మెడలుకూడా గెల్చింది. ఇతర సంఘ బాలలుకూడా ఆటలలో పాల్గొనాలని ఆశిస్తోంది.

## సరస్వతీ ఆంధ్రబాల భక్తసంఘం (ఆలంబజారు; కలకత్తా)

డిసెంబరు 25 తేదీని ఈ సంఘం రాజాఓగాన్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుల అధ్యక్షతను స్థాపించబడింది. సభ్యులు 25 మంది. మంచి ఆశయము లతో నడుపబడుతోంది. రాష్ట్రేత రాంధ్ర బాలల ఉత్సాహం కొనియాడ దగినది.

## పిఠాపురం జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ బాలసంఘము :

### ఉపసంఘము

బడిపిల్లలకు, అనాధులకు సహాయము చేయుచున్నది.

## కోసలనగరము నవభారత ఆంధ్ర బాల సంఘము :

జనవరి 1 తేదీని ఈ సంఘం స్థాపించ బడింది. శ్రీ మునుస్వామి నాయుడు గారు ఎంతో సహాయం చేశారు. ప్రస్తుతం 30 మంది సభ్యులు వున్నారు. శ్రీ N. చంగల్ రాజుగారు కార్యదర్శి.

## లవకుశ బాలసంఘము

(బూదిముట్లు)

జనవరి 8 తేదీని త్యాగరాయ ఉత్సవం జరిపించారు. 1000 దీపములతో ఊరు అలంకరించారు.

## బొబ్బిలి 'నవభారతి' బాలసంఘం.

ఈ సంఘం బాలలు కేవలం విజ్ఞానం, వినోదం సంపాదించుటకు పాటుపడతారు.

ఉగాదినుండి "నవభారతి" అనే పిల్లల వ్రాత మాసపత్రిక నడుపుతుంది.

## వార్తలు

బెంగాల్ రాష్ట్రములోని టిటాఘుర్ పిల్లెంబాడీ ప్రాంతములోవున్న ఆంధ్ర ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ నల్ల అప్పారావుగారును, విద్యార్థులును ఆంధ్ర తుపానునిధిని వసూలు చేయుచున్నారు.

---o---

భీమవరం బాలసంఘంవారు 'శూరబాల' అనే వ్రాతపత్రిక నడుపుతున్నారు.



*

రాగిణీవారి
తిరుగుబాటులో
బేబీ సుమిత్ర
బేబీ మల్లిక
బలేబాగా
నటించారు
చూడండి.

*

# ప్రశ్నలూ — జవాబులూ

ప్రశ్న :-ఎవరైనా తప్పు చేస్తే ముక్కుమీద వేలు పెట్టుకొని "తప్పు!" అని అంటాం. ముక్కుమీద వేలు ఎందుకు పెట్టుకోవాలి?

—చిన్నింటి తోడుబాబు (విజయనగరం)

జవాబు :-"తప్పు" అని ఊరికే నోటితో అనేకంటే, దానికి గురుతుగా వేలుని ముక్కుమీద పెట్టుకొని చెప్తే ఎదుటివాడికి బాగా బోధపడుతుంది. తప్పుచేసిన వాడి దృష్టిని ఆకర్షిస్తుంది. "తప్పు" అని అనకుండా ముక్కుమీద వేలు పెట్టుకున్నా, అర్థమయిపోతుంది. మాట్లాడకుండా సౌంజ్ఞ చేయడానికి పనికివస్తుంది. ఏం?

ప్రశ్న :-చెవిదగ్గర చెంబు పెట్టుకుంటే సన్నని మోత వినిపిస్తుంది. ఎందుచేత?

—వడలి సుందర రామయ్య (ఏలూరు)

జవాబు :-చెంబులోవున్న గాలిని బంధిస్తాం గనక ఆ శబ్దాలు 'ఝుం' అని వినిపిస్తాయి. మీ చెవులను చేతులతో మూసుకొన్నా ఆశబ్దం వినిపిస్తుంది. శబ్దాలు ఎలాగ వినిపిస్తాయో, ఎలాగ ప్రయాణం చేస్తాయో మీరు పెద్దవారయాక చదివి తెలుసుకోండి.

ప్రశ్న :-ముద్దుల బాల పుట్టిన తేదీ తెలపండి. బాల ఎన్ని కాపీలు పోతున్నాయి.

—జీ. మాధవరెడ్డి (మదనపల్లి)

జవాబు :-బాల 1945 ఆగస్టు 15 తేదీ-పుట్టింది. సుమారు 22,000 కాపీలు పోతున్నాయి.

ప్రశ్న :-"బాల"లో పడేపిల్లల ఫోటోలు మేము పంపాలా? మీరే తీయిస్తారా?

—కె. పద్మావతి (హుజూరు నగర్)

జవాబు :-మీరే పంపాలి. ఫోటోతో ఆరు రూపాయలు కూడా పంపాలి.

ప్రశ్న :-అన్నయ్యా! నువ్వు స్వయంగా ఒక బాల చిత్రాన్ని తీయకూడదూ?

—యస్. ఎ. షరీఫ్ (కడప)

జవాబు :-ఓ-ఎందుకు తీయకూడదూ? సరదాగల బాలలు తయారుచేయాలని వుంటే, నాకు ఓపిక వుంటే, ఇది వుంటే అది వుంటే, అన్నీ వుంటే నాకు తీయడానికి అభ్యంతరం లేదు.

ప్రశ్న :-పిల్లలను చూచినతోడనే మనలను ఆకర్షించునది ఏది

—భాగీ లలితాంబ

జవాబు :-ఆ అందమైన ముఖము, ఆ చిరునవ్వు-అంతేనా?

ప్రశ్న :- తెల్ల ఆవు తెల్లపాలు ఇస్తే నల్లఆవు నల్ల పాలు ఇయ్యదేమి?

—వి. నరసింహామూర్తి (బరంపురం)

జవాబు :-నల్ల ఆవు తెల్లపాలు ఇస్తుంది కదా, తెల్లఆవు నల్ల పాలిస్తేనేమో? దీనికి ముందు సమాధానం చెప్పు.

ప్రశ్న :-నాకు సినీమాలో యాక్టు చేయాలని వుంది, హాస్య నటుడుగా? నువ్వేమంటావు?

—కె. గోకుల్ మోహన్ (విశాఖపట్టణం)

జవాబు :-మీ పెద్దలు అనుమతి ఇస్తే మంచిదే. నాటకాల్లో యాక్టు చేయడం ముందు నేర్చుకో!

ప్రశ్న :-సాధారణముగా ధనవంతులు లావుగాను, బీదవారు సన్నముగాను వుంటారు. కారణం?

—జి. శేషాచార్యు (బొబ్బిలి)

జవాబు :-తమ్ముడా! నీ అభిప్రాయం పొరపాటు. గొప్పవాళ్లలో కూడా చాలామంది సన్నంగా వుంటారు. సన్నం, లావూ డబ్బును బట్టి కాదు; పుట్టుక, మనస్సు, ఆహారం బట్టి వుంటుంది.

ప్రశ్న :-చలికాలంలో ఇంట్లో బిందెల్లో నీళ్లు చల్లగా వుంటాయి. బావిలోని నీరు వెచ్చగా వుంటాయి కారణం?

—నూనె కృష్ణమూర్తి (ఒంగోలు)

జవాబు :- పగల్లా ఎండకి భూమి వేడి ఎక్కువగా వుంటుంది. ఆ వేడి రాత్రిళ్లు వేగంగా చల్లారిపోదు. అంచేత బావిలోని నీరు పొద్దున్న వెచ్చగా వుంటుంది.



మంచి ముత్యాలు, కెంపులు, నీలాలతో అసలు నవరత్న


* బంగారుల్లో చేయబడిన కొత్త రకాల కమ్మలు. *

KOTA NARSIMHULU CHETTY & SON,

217 3, China Bazar Madras-1.

# మాటలతో ఆటలు---నెం 4

బాలా! ఈదిగువ చదరంలోని అక్షరాలు నింపి, మాటలు పూర్తిచేసి ఉంచుకో! ఒచ్చేనెల 'బాల'లో సరియైన సమాధానం చూడు.




## ఆధారాలు

### అడ్డము

2. దున్నపోతు
5. సువాసన
7. మామిడి చెట్టు
8. ప్రభుత్వ చేసేది
11. పగలు రాత్రులు
13. కరిడీ
14. "బిగువు" (తలనరికి)
15. పంచపాండవులలో ఒకడు

### నిలువు

1. ఆంధ్రులకు పనికిరాని ఇది బోలెడు వుంది.
3. సరియైనవి
4. సూర్యుడు
6. పువ్వు
9. చెట్లు
10. ఒకరి కంటె హెచ్చుమంది
12. ఒక పండు
13. ఏదో ఇది చెప్పి మన రాష్ట్రాన్ని వెనక్కి తోసేస్తున్నారు.

## బాలానందం

### ఫిబ్రవరి 1950

### 4-వ తేదీ శనివారం

రారండోయ్; అక్కయ్య కబుర్లు; బుద్ధుడు-దానిమ్మపండు-నాటిక; దానిమ్మపండు-పాట; అనగా అనగా కథ; పద్యాలు; చాలునింక.

### 11-వ తేదీ శనివారం

రారండోయ్; అక్కయ్య కబుర్లు; మొండిజగ్గడు-నాటిక; రైలుబండి-పాట అనగా అనగా కథ; చిక్కు ప్రశ్నలు; మీ పాటలు, కథలు; చాలునింక.

### 18-వ తేదీ శనివారం

రారండోయ్; అక్కయ్య కబుర్లు; మంత్రి-బంటు-నాటిక; అనగా అనగా కథ; మీకథలు, కబుర్లు: చాలునింక.

### 25-వ తేదీ శనివారం

రారండోయ్; అక్కయ్య కబుర్లు; అశోకుడు - మంత్రులు - నాటిక; మన జెండా - పాట; అనగా అనగా కథ; మీ పాటలు పద్యాలు; చాలునింక.

## ఆటవిడుపు

### ఫిబ్రవరి 1950

### 5-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార: ఉత్తరాల సంచీ; "పగటివేషాలు" - నాటిక; రయితు పాటలు; బాలవార్తలు; పోదామా!

### 12-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచీ; తాతయ్యతో పొట్టిబావ ఆలోచనలు; బీద ఇల్లాలు (టర్కీ దేశపు కథ;) బాలవార్తలు; పోదామా.

### 19-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచీ; "నత్తిమామయ్య" - నాటిక; కోతికి పాఠం (జపానుదేశపు కథ); బాలవార్తలు; ఇవీ అవీ-పోదామా.

### 26-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచీ; తెలుగు తల్లులు-(2) నాయకురాలు; మరదలు అలక, బావ ఓదార్పు; బాలవార్తలు; ఇవీ అవీ-పోదామా.

---

**తెలుసా**

"బాలా ప్రెస్సు"లో సరికొత్త ఇంగ్లీషు, తెనుగు టైపులువున్నాయి. శుభలేఖలు. పిలుపుపత్రాలు, రశీదులు. నోటీసులు మొదలగు అచ్చుపనులు అందముగా చేయగలరు. తెలుసా?

## మాటలతో ఆటలు నెం॥ 3

(జవాబులు)

అడ్డము :- 1. గంగిరెద్దు; 4. గది; 5. వేడుక; 7 భూమి; 8. సంక్రాంతి; 10 మునిగి; 13. పేక/హాక; 14. గాలి.

నిలువు :- 1. గంగరావి; 2. గంటెడు; 3. రెక్క; 5. కలము; 6. వేసంగి; 9. తిలకము; 11. నిజము/నిక్కము; 12. గని/ఖని.

## పొడుపు ప్రశ్నలు (జవాబు)

1. పండిత నెహ్రూ; 2. పటేలు; 3. పట్టాభి; 4. ఆంధ్ర కేసరి; 5. సీఆర్; 6. గిరి; 7. రంగా.






## పేరు పెట్టండి

క్రిందటి నెల "బాల"లో పేరు పెట్టండి అన్నదాని జవాబు "వీణా దేవి." పాపాయిని ఆతల్లి వీణావాయిస్తున్నట్టు చేతులలో పట్టుకుంది గనక.





## కావలెను

ఆరామ ద్రావిడ సత్కుటుంబమునకు చెంది రూ॥ 150/- నెల జీతముగల 28 సం॥ యువకునకు పైశాఖకు చెంది 20 సం॥ మించని విద్యావతి అయిన యువతి కావలెను.

Box No. 3. C/o BALA, Madras 14.


Edited and Published by N.Raghava Rao & Printed by N.Kameswari at the "BALA PRESS", 170, Royapettah High Road, Madras-14

## జై భారత్!



శ్రీ జి. సుబ్బయ్యశెట్టిగారి బాలలు
(తిరుపతి)

## పోలీస్!




చి॥ మండ సూర్యనారాయణమూ
(పెద్దపల్లి)

## నవ్వవేం!



చి॥ నారపరాజు అర్జున్ రావు
(హుజూర్ నగర్)



చి॥ పోగుల సూర్యమోహన్
(రమణక్క పేట)

ప్రేక్షకులను తండోపతండములుగ
తరలించుకు వస్తున్నది...
వాహినీ వారి
గుణసుందరి
కథ...

ఇప్పుడు
విజయవాడ, తెనాలి, గుంటూరు, బందరు,
రాజమహేంద్రవరం, ఏలూరు, కాకినాడ,
విశాఖపట్నం, విజయనగరం, బళ్లారి,
కర్నూలు, నెల్లూరు, భీమవరం,
గుడివాడ, బరంపురంలలో
చూపబడుతోంది.



డైరెక్టర్
కె. వి. రెడ్డి, B.Sc (HONS)
అసోసియేట్... కె. కామేశ్వరరావు, B.A.

స్టూడియో... వాహిని